www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 33 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు బుధవారం సెప్టెంబర్ 09, 2026 పేజీలు:12 వెల.10/-

## మోదీ హాజరయ్యే సదస్సు.. PMO ఫేక్ ఐడీ, తుపాకీ కలకలం!



2లో

# ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన డిప్యూటీ సీఎం
- స్పీకర్‌ను అవమానించడం అంటే సభ మొత్తాన్ని అవమానించడమే
- బీఆర్ఎస్ సభ్యులు యావత్ చట్టసభను అవమానించారని ఆరోపణ
- తాతా మధు, నవీన్ రెడ్డిపై చర్యలకు సభ తీర్మానం
- ఫ్యూడల్ భావజాలం నుంచే బీఆర్ఎస్ పుట్టింది: భట్టి
- తీర్మానాన్ని మండలి ఛైర్మన్‌కు పంపాలని నిర్ణయం





హైదరాబాద్: స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ భావజాలం, ఆలోచన స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. ఈ రోజు మంగళవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ఇది స్పీకర్‌కు కాదు సభకు జరిగిన అవమానం అని తెలిపారు. తాతా మధు, నవీన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సభ తీర్మానించిందన్నారు. యావత్ చట్టసభనే బీఆర్ఎస్ సభ్యులు అవమానించారు. సభాపతిని అంటే సభ మట్నత్తాన్ని అన్నట్లే దళిత వర్గాల్లో పుట్టి ఎదిగి వచ్చిన వ్యక్తి స్పీకర్ గడ్డం ప్రసాద్ అని తెలిపారు. ఫ్యూడల్ విధానం మీద పోరాడిన చరిత్ర ఈ సభకు ఉందన్నారు. ఫ్యూడల్ భావజాలం నుంచి పుట్టిందే బీఆర్ఎస్ అని ప్రస్తుతం ఫాంహౌజ్ కుట్ర నడుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాతా మధు, నవీన్ రెడ్డిలపై చర్యలకు మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భట్టివిక్రమార్క బలపరిచారు. తీర్మానాన్ని మండలి ఛైర్మన్‌కు పంపాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు

## యువ ఫిలిం మేకర్స్‌కు బతుకమ్మ ఛాలెంజ్

# 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్--2026' పోస్టర్ ఆవిష్కరణ

- ఛాలెంజ్‌ను సద్వినియోగం చేసుకోండి: కోమటిరెడ్డి
- షార్ట్‌ఫిలింలు, పాటలు, వీడియోలతో ప్రతిభకు వేదిక
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై సృజనాత్మకతకు అవకాశం
- యువత, విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులు పాల్గొనాలని పిలుపు
- బతుకమ్మ విశిష్టతను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడమే లక్ష్యం
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహనకు దోహదం

2లో



# బీఆర్ఎస్‌కు పార్టీగా కొనసాగే అర్హత లేదు: మహేష్ గౌడ్

- బీఆర్ఎస్ గుర్తింపు రద్దు చేయాలి: టీపీసీసీ చీఫ్
- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- తాతా మధుతో కేసీఆర్ అలా మాట్లాడించారని ఆరోపణ
- బీఆర్ఎస్ దళిత, గిరిజన వ్యతిరేక పార్టీ: మహేష్ గౌడ్
- స్పీకర్‌ను అవమానించడం రాజ్యాంగబద్ధ పదవిని అవమానించడమేనని వ్యాఖ్య
- తాతా మధు వ్యాఖ్యలపై మండలిలో మహేష్ గౌడ్ ఆగ్రహం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీని తక్షణమే డిస్మిస్ చేయాలని కాంగ్రెస్ డిమాండ్




హైదరాబాద్: ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ కు రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత లేదని.. ఆ పార్టీ గుర్తింపు రద్దు చేయాలని కోరారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్?పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై మంగళవారం (సెప్టెంబర్ 8) మండలిలో మహేష్ కుమార్ రియాక్ట్ అయ్యారు.స్పీకర్‌ను అవమానించడం తాతా మధు ఆలోచన కాదని.. తాతా మధును కేసీఆర్ ఉసిగొల్పి అలా మాట్లాడించారని ఆరోపించారు. దళిత మహిళలను అవమానించిన పార్టీ బీఆర్ఎస్ అని.. బీఆర్ఎస్ దళిత, గిరిజనుల వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ ను కోరారు.

మిగతాద్ది 2 లో



## తాతా మధుపై చర్యలు తీసుకునే అధికారమున్నా అలా చేయలేదు: స్పీకర్

హైదరాబాద్: అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకునే అధికారం తనకుందని.. కానీ తాను అలా చేయలేదని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మీడియాతో స్పీకర్ చిట్‌చాట్ నిర్వహించారు.

2లో

# పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువు పొడిగింపు

- సెప్టెంబర్ 16 సాయంత్రం 5 గంటల వరకు అవకాశం
- మొత్తం 7,437 పోలీసు ఉద్యోగాల భర్తీ
- గత గడువు సెప్టెంబర్ 9
- ఇప్పటివరకు 3,38,336 మంది రిజిస్ట్రేషన్
- 2,88,530 మంది ఫీజు చెల్లింపు
- ఆధార్ వెరిఫికేషన్ 95%కిపైగా పూర్తి
- చివరి నిమిషంలో దరఖాస్తు చేయొద్దని సూచన




2లో..

## ఆన్‌లైన్‌లో గణేశ్ మండపాల నమోదు తప్పనిసరి: సీపీ సజ్జనార్

హైదరాబాద్: నగరంలో గణేశ్ మండపాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా.. గణేశ్ మండపాల వివరాలను ఉత్సవ నిర్వాహకులు ముందస్తుగానే policeportal.tspolice.gov.in/index.htmలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ముందుగా సమాచారం ఇస్తే ఆయా ప్రాంతాల్లో పటిష్ఠ బందోబస్తు, భద్రతా ఏర్పాట్లకు, నిమజ్జనం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసు యంత్రాంగానికి సులువవుతుందన్నారు.





## ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు

హైదరాబాద్: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సస్పెన్షన్ వేటు వేశారు. ఇద్దరినీ సస్పెండ్ చేయాలని శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం ప్రవేశపెట్టారు.

# కేటీఆర్, హరీశ్‌రావు విడుదల

- రేవంత్ సర్కార్‌పై తీవ్ర ఆగ్రహం
- కాంగ్రెస్‌ది దమనకాండ.. డైవర్షన్ పాలిటిక్స్: హరీశ్‌రావు
- హెడ్‌లైన్స్ మారుతాయి.. ప్రజల జీవితాలు మారవు: హరీశ్‌రావు
- మహిళా ఎమ్మెల్యేలపై దాడిని ఖండించిన కేటీఆర్
- 600కు పైగా హామీలిచ్చి.. వెయ్యి రోజులైనా నెరవేర్చలేదు: కేటీఆర్
- కేసీఆర్ ఇంటి ముట్టడి నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల అరెస్టులు
- బోయిన్‌పల్లి, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ల నుంచి విడుదల
- రాష్ట్రంలో ఉద్రిక్తతలపై బీఆర్ఎస్ నేతల తీవ్ర విమర్శలు



హైదరాబాద్: కాంగ్రెస్ గుండాలను కేసీఆర్ ఇంటి మీదకు పంపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బోయిన్‌పల్లి పీఎస్ నుంచి విడుదలైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళా ఎమ్మెల్యేల మీద హేయంగా దాడి చేశారని అందరి కంటే ముందు చావు వచ్చేది కాంగ్రెస్ పార్టీకేనని 600కు పైగా హామీలిచ్చి వెయ్యిరోజులైనా ఇంకా వాటిని నేరవేర్చలేదని..స్కూటీలు ఇస్తానని లూటీలు చేశారని రేవంత్ సర్కారుపై ధ్వజమెత్తారు. దశాబ్దాల తెలంగాణ కలను కేసీఆర్ నెరవేర్చారని ప్రపంచ పటంలో హైదరాబాద్‌ను విశ్వనగరంగా నిలబెట్టారని కొనియాడారు.అనంతరం జవహర్ నగర్ పీఎస్ నుంచి విడుదలైన అనంతరం హరీష్ రావు మాట్లాడారు.

మిగతాద్ది 2 లో




2లో

## తెలంగాణ పోలీస్ శాఖలో బదిలీలు.. కొత్త పోస్టింగ్‌లు

హైదరాబాద్: తెలంగాణ పోలీస్ శాఖలో 17 మంది డీఎస్పీ స్థాయి అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు కల్పిస్తూ డీజీపీ సి.వి.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు సిఫారసుల మేరకు ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీ అయిన అధికారులను వెంటనే రిలీవ్ చేసి, వారికి కేటాయించిన కొత్త స్థానాల్లో విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత యూనిట్ అధికారులను డీజీపీ ఆదేశించారు.

### అధికారులు ఎవరెవరు.. ఎక్కడికి బదిలీ అయ్యారంటే..?

1. కె. బాలకృష్ణారెడ్డి -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనను మల్కాజిగిరి సైబర్ క్రైమ్స్ ఏసీపీగా నియమించారు.
2. ఎస్.జి. శివశంకర్ -- ప్రస్తుతం మల్కాజిగిరి సైబర్ క్రైమ్స్ ఏసీపీగా ఉన్న ఆయనను బదిలీ చేసి హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు.



# సరూర్‌నగర్‌లో గజం రూ.1,64,000

- సరూర్‌నగర్‌లో భూమికి భారీ డిమాండ్
- 4,356 చదరపు గజాల స్థలానికి హెచ్ఎండీఏ వేలం
- కనీస ధర రూ.1.50 లక్షలుగా నిర్ణయం
- వేలంతో రూ.71.44 కోట్ల ఆదాయం
- ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్‌కు సమీపంలో స్థలం
- వ్యాపార వర్గాల నుంచి అనూహ్య స్పందన
- హైదరాబాద్‌లో భూముల డిమాండ్‌కు నిదర్శనం

హైదరాబాద్: సరూర్‌నగర్‌లోని 4,356 చదరపు గజాల స్థలానికి సోమవారం హెచ్ఎండీఏ బిడ్డింగ్ నిర్వహించింది. గజానికి రూ.1,50,000 కనీస ధర నిర్ణయించగా, అత్యధికంగా రూ.1,64,000 నమోదైంది. వేలం ద్వారా రూ.71.44 కోట్ల ఆదాయం సమకూరింది. వేలం వేసిన భూమి.. సరూర్‌నగర్‌లోని ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్ తదితర ప్రాంతాలకు దగ్గరగా ఉండడంతో వ్యాపార వర్గాల నుంచి అనూహ్యమైన స్పందన లభించినట్లు అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో భూములకు ఉన్న డిమాండ్‌ను ఈ ధర ప్రతిబింబించిందని తెలిపారు.

త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

బుధవారం సెప్టెంబర్ 09, 2026

www.trinetnews.com

# 'బతుకమ్మ ఛాలెంజ్‌ను సద్వినియోగం చేసుకోండి'

మొదటిపేజీ తరువాయి



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ. దీనిని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంతో పాటు యువతలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్--2026'ను యువ ఫిలిం మేకర్స్ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుందరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, సెట్విన్ మాజీ చైర్మన్ గిరిధర్‌రెడ్డితో కలిసి మంత్రి ఛాలెంజ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**విజయవంతం చేయాలని..**

మంత్రి మాట్లాడుతూ.. షార్ట్‌ఫిలింలు, పాటలు, వీడియోల ద్వారా యువత తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ ఛాలెంజ్ చక్కటి వేదికగా నిలుస్తుందన్నారు. బతుకమ్మ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, జానపద కళలు, సంప్రదాయాలతో పాటు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సృజనాత్మకంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. యువ ఫిలిం మేకర్స్, విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్--2026'ను విజయవంతం చేయాలని మంత్రి కోరారు.

## తాతా మధుపై చర్యలు తీసుకునే అధికారమున్నా అలా చేయలేదు: స్పీకర్

మొదటిపేజీ తరువాయి

"శాసనసభలో సభ్యుడు కాకపోయినా తాతా మధుపై చర్యలు తీసుకునే అధికారం నాకుంది. బీఆర్ఎస్‌లాగా వెంటనే బహిష్కరించలేను. ఏదైనా ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరిస్తున్నాం. మహిళా సభ్యులపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించినట్లు తేలితే చర్యలు తీసుకుంటాం. రాహుల్ గాంధీ నల్ల టీషర్ట్ వేసుకుని వెళ్లారు కానీ.. అదానీ ఫొటో పెట్టుకోలేదు. తాతా మధు వ్యవహారంలో కేసీఆర్ వచ్చి క్షమాపణ చెప్పాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. సమావేశాలకు హాజరుకావాలని ప్రతి సెషన్ ముందు ఆయన్ను కోరుతూనే ఉన్నాను. ఇవాళ నేను సభ నడపలేనని చెప్పాను. ప్యానల్ స్పీకర్‌గా కడియం శ్రీహరి సభను నడిపిస్తారు" అని గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.

## పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి

పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించింది. సెప్టెంబర్ 16 సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించినట్లు పోలీసు నియామక మండలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (TSLPRB) 7,437 పోస్టుల భర్తీకి జులై 29న నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌లో పోలీస్ కానిస్టేబుల్ సివిల్(3,697) ఏఆర్(1,052), పోలీస్ కానిస్టేబుల్ (ఎస్ఏఆర్ సీపీఎల్ మెన్) 24, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్(1,380), ఫైర్ ఫైటర్(751), జైలు వార్డర్(208) పోస్టులున్నాయి. దరఖాస్తు చివరి తేదీ సెప్టెంబర్ 9గా నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ గడువును సెప్టెంబరు 16 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 3,38,336 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా.. 2,88,530 మంది అభ్యర్థులు ఫీజు చెల్లించి దరఖాస్తు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లినట్లు టీఎస్ఎల్ఆర్‌బీ తెలిపింది. అభ్యర్థుల ఆధార్ వెరిఫికేషన్ కూడా 95 శాతానికి పైగా పూర్తయిందని పేర్కొంది. చివరి నిమిషంలో దరఖాస్తు చేస్తే సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, అభ్యర్థులు ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సూచించింది.

## బీఆర్ఎస్‌కు పార్టీగా కొనసాగే అర్హత లేదు: మహేష్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

వివాదం ఏంటంటే..?

సోమవారం (సెప్టెంబర్ 7) తెలంగాణ వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ 1000 రోజుల పాలన ఫెయిల్ అని ప్రింట్ చేసి ఉన్న బ్లాక్ టీ షర్ట్స్‌ ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకి వచ్చారు. దీంతో అసెంబ్లీ గేట్ దగ్గర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు.

బ్లాక్ టీ షర్టులతో లోపలికి అనుమతించలేదు. తమను ఎందుకు ఆపుతున్నారంటూ పోలీసులతో బీఆర్ఎస్ సభ్యులు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తీవ్ర ఆగ్రహానికి గురై 'ఎవడ్రా స్పీకర్.. ఎవడ్రా మీకు అధికారం ఇచ్చింది' అంటూ స్పీకర్ను ఏకవచనంతో సంబోధించాడని కాంగ్రెస్ ఆరోపించింది.ౢాశీశ్రీఁఱఎం

రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి కనీస మర్యాద ఇవ్వకుండా బీఆర్ఎస్ నేత చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్ స్థానంలో ఉండటం నచ్చకే బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వ్యాఖ్యలను శాసన సభలో సీఎం, మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యేలు తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీని తక్షణమే డిస్మిస్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు

మొదటిపేజీ తరువాయి

దీనిపై మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన చైర్మన్.. సెషన్ మొత్తానికి ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. అనంతరం మండలి వాయిదా పడింది.

అంతకుముందు శాసనసభ కూడా తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని తీర్మానించింది. మంత్రి దామోదర రాజనర్సింహ ఈ మేరకు సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. "స్పీకర్‌పై తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోంది. సభామర్యాదలకు విరుద్ధమైన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతోంది. మహిళల ఎదుట అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తోంది. బీఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తనకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత తీసుకోవాలి. శాసనసభాపతికి కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి. నిబంధనలకు అనుగుణంగా మండలి చైర్మన్ చర్యలు తీసుకోవాలి" అని శాసనసభ తీర్మానించింది.

## యూకే ఏటీసీలో సమస్య.. 300 విమానాలు రద్దు!

యూకేలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతిక సమస్య తలెత్తింది. లండన్‌లోని హీత్రూ, స్టాన్‌స్టెడ్ విమానాశ్రయాల నుంచి రాకపోకలు సాగించే అనేక సర్వీసులు రద్దయ్యాయి. దీంతో పాటు మాంచెస్టర్, బర్మింగ్‌హామ్ తదితర నగరాల్లోని ఎయిర్‌పోర్ట్‌లపై తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్‌రాడార్24 పేర్కొన్న వివరాల ప్రకారం.. ఇప్పటివరకు దాదాపు 300 విమానాలు రద్దయినట్లు సమాచారం. సమస్యను పరిష్కరించేందుకు ఇంజినీర్లు ప్రయత్నిస్తున్నారని, సేవల పునరుద్ధరణకు కొంత సమయం పడుతుందని బ్రిటన్ 'నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్' తెలిపింది.ఈ ప్రభావం బ్రిటిష్ ఎయిర్‌వేస్, ఈజీజెట్, కెఎల్ఎం, లుఫ్తాన్సా సహా అనేక విమానయాన సంస్థల సర్వీసులపై పడినట్లు ఫ్లైట్‌రాడార్ పేర్కొంది. సంబంధిత ఎయిర్‌లైన్స్ అప్‌డేట్‌లకు అనుగుణంగా ప్రయాణికులు నడుచుకోవాలని సూచించింది.

# కేటీఆర్, హరీశ్‌రావు విడుదల

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. రేవంత్ చేసే దమనకాండను రాష్ట్ర ప్రజలంగా గమనిస్తున్నారన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌తో హెడ్ లైన్స్ మారుతాయి కానీ ప్రజల జీవితాలు మారవని చెప్పారు. హరీష్ రావు మాట్లాడుతూ.."తెలంగాణలో క్రాప్ హాలిడే ప్రకటించారు. యూరియా యాప్‌లు పెట్టి రైతుల ఉసురు పోసుకుంటున్నారు. రాష్ట్రంలో ఉద్యోగులు ధర్నా చేస్తున్నారు. ఉద్యోగుల ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదు. నయాపైసా ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వడం లేదు. సబితక్క గొంతు మీద మగ పోలీసు చేయి వేసి నొక్కారు అసెంబ్లీ గౌరవ సభను రేవంత్ కౌరవసభగా మార్చారు." అన్నారు. కాగా ఈ రోజు రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్తితులు ఏర్పడ్డాయి.

**ఏం జరిగింది?**

కేసీఆర్ ఇంటి ముట్టడికి కాంగ్రెస్ నేతలు ఇచ్చిన పిలుపుతో యాదాద్రిలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కేసీఆర్ ఇంటిని ముట్టడించేందుకు వెళుతున్న కాంగ్రెస్ నేతల్ని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. కేసీఆర్ ఎర్రవెల్లి నివాసం ముట్టడికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వెళ్తున్నారనే సమాచారంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అప్రమత్తమయ్యారు. అసెంబ్లీ నుంచి ఎర్రవల్లికి బయల్దేరారు.

ఈ క్రమంలో కేసీఆర్‌కు మద్దతుగా వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బొల్లారం వద్ద భారీ ఎత్తున మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. బొల్లారం చౌరస్తా నుండి ఎరవెల్లి వైపు రోడ్డుపై కేటీఆర్ హరీష్ రావు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నడుచుకుంటూ వెళ్లారు. హకీంపేట్ దాటిన తర్వాత కేటీఆర్, హరీష్ రావుతో పాటు ఇతర పార్టీ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేటీఆర్‌ని బోయిన్ పల్లి, హరీష్ రావును జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ తరలించారు. కాసేపటి క్రితమే వారిద్దరిని విడుదల చేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరు మీడియా ఎదుట మాట్లాడారు.

## తెలంగాణ పోలీస్ శాఖలో బదిలీలు.. కొత్త పోస్టింగ్‌లు

మొదటిపేజీ తరువాయి

3. ఎస్‌కే అబ్దుల్ రహ్మాన్ -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనకు జయశంకర్ భూపాలపల్లి డీసీఆర్‌బీ డీఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు.
4. ఏ. రవికుమార్ -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనను జగిత్యాల డీసీఆర్‌బీ డీఎస్పీగా నియమించారు.
5. బి. నందిరామ్ నాయక్ -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనకు హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలోని డీజీ కంట్రోల్ రూమ్ డీఎస్పీగా బాధ్యతలు అప్పగించారు.
6. బి. సోమ్నారాయణ్ సింగ్ -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనను తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ) డీఎస్పీగా నియమించారు.
7. జె. వెంకటేశ్వర్‌రావు -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనకు మెదక్ డీసీఆర్‌బీ డీఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు.
8. బి. కిషన్‌కుమార్ -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనను హైదరాబాద్ సెక్రటేరియట్ సెక్యూరిటీ ఏసీపీగా నియమించారు.
9. ఎల్. రమేష్‌కుమార్ -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనకు హైదరాబాద్ సిటీ సీటీసీ ఏసీపీగా పోస్టింగ్ ఇచ్చారు.
10. ఎన్. శ్రీనివాస్‌రెడ్డి -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనను సంగారెడ్డి డీసీఆర్‌బీ డీఎస్పీగా నియమించారు.
11. కాదేరు వెంకట్‌రెడ్డి -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనకు తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ) డీఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు.
12. కొమల్ల సుబ్బరామిరెడ్డి -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనను హైదరాబాద్ సిటీ సీసీఎస్ అండ్ డీడీ ఏసీపీగా నియమించారు.
13. ఎస్. సుదర్శన్ -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనకు హైదరాబాద్ సిటీ సీసీఎస్ అండ్ డీడీ ఏసీపీగా పోస్టింగ్ ఇచ్చారు.
14. ఎన్. శంకర్ -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనను హైదరాబాద్ సెక్రటేరియట్ సెక్యూరిటీ ఏసీపీగా నియమించారు.
15. పి. విజయ్‌కుమార్ -- వెయిటింగ్‌లో ఉన్న ఆయనకు వెస్ట్‌జోన్ రోడ్ సేఫ్టీ డీఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు.
16. కె. భాస్కర్ -- ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల డీసీఆర్‌బీ డీఎస్పీగా పనిచేస్తున్న ఆయనను బదిలీ చేసి తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ) డీఎస్పీగా నియమించారు.
17. ఎం. వెంకట నర్సయ్య -- ప్రస్తుతం ఆదిలాబాద్ డీసీఆర్‌బీ డీఎస్పీగా పనిచేస్తున్న ఆయనను బదిలీ చేసి సీఐడీ డీఎస్పీగా నియమించారు.

## మోదీ హాజరయ్యే సదస్సు.. PMO ఫేక్ ఐడీ, తుపాకీ కలకలం!

మొదటిపేజీ తరువాయి



ముంబయిలో ప్రధాని మోదీ పాల్గొనాల్సిన ఓ కార్యక్రమంలో భద్రతా సమస్య ఎదురైంది. కొన్ని గంటల ముందే సభా ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను ముంబయి పోలీసులు అరెస్టు చేశారు. అనుమానితుడి వద్ద ప్రధానమంత్రి కార్యాలయం పేరుతో ఫేక్ ఐడీ కార్డు, అతడి బాడీగార్డ్‌గా పేర్కొన్న మరో వ్యక్తి వద్ద తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. విషయం తీవ్రత దృష్ట్యా.. ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఈ కేసు దర్యాప్తు బాధ్యతను చేపట్టారు. ప్రస్తుతం ఆ ఇద్దరిని విచారిస్తున్నారు. ముంబయిలోని బాంద్రా- కుర్లా కాంప్లెక్స్‌లోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ కార్యక్రమం జరగనుంది. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును ప్రధాని మోదీ మంగళవారం సాయంత్రం ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో వేదిక సమీపంలో తనిఖీలు చేస్తున్న పోలీసులకు ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని ప్రశ్నించగా.. రోహన్ పరేఖ్ (24) అనే వ్యక్తి వద్ద ప్రధానమంత్రి కార్యాలయం పేరుతో ఫేక్ ఐడీ కార్డు, అతడి గన్‌మెన్ వద్ద తుపాకీ లభించింది. అప్రమత్తమైన అధికారులు వాటిని స్వాధీనం చేసుకొని వారిద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు.

# విద్యార్థుల కోసం 5 లక్షల సిమ్‌కార్డులు



విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైని అన్నారు. ప్రస్తుత మార్కెట్‌కు అనుగుణంగా వారంతా నైపుణ్యాలు నేర్చుకోవాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల కోసం 5లక్షల సిమ్ కార్డులు కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఈ మేరకు ఉన్నతస్థాయి కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ-లెర్నింగ్‌లో భాగంగా ఈ ఏడాది 10 నుంచి 12 తరగతి చదివే విద్యార్థుల్లో 5లక్షల మందికి ట్యాబ్‌లు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. వీటికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించేందుకు సిమ్ కార్డులు కొనుగోలు చేయాలని తాజాగా నిర్ణయించింది. తద్వారా విద్యార్థులు ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్‌తోపాటు ఇతర విద్యా సంబంధిత సేవలు పొందే వీలుంటుందని హరియాణా ప్రభుత్వం భావిస్తోంది.

## మైనర్ బాలికపై అత్యాచారం.. నిందితుడికి మరణశిక్ష



తమిళనాడులోని తిరునెల్వేలిలో ఓ మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో పోక్సో ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నాలుగేళ్ల క్రితం జరిగిన ఈ ఘటనలో ఒక నిందితుడికి న్యాయస్థానం మరణశిక్ష విధించింది. మరో ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళితే.. తిరునెల్వేలికి చెందిన 16 ఏళ్ల బాధితురాలికి 2022లో పెయింటర్‌గా పనిచేసే మునీశ్వరన్ (25) పరిచయమయ్యాడు. రెండు వారాల పాటు వీరిద్దరూ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఆ తర్వాత పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆ బాలికను అతడు మీనాక్షిపురంలోని తన బంధువుల ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ తన స్నేహితులు చిన్నకుట్టి, మురుగేశన్‌తో కలిసి బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

**గర్భస్రావం వికటించి బాలిక మృతి**

ఈ విషయాన్ని బాధితురాలు తన కుటుంబసభ్యులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోక్సో (ఽఽ) చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. దీనిపై విచారణ జరిపిన ప్రత్యేక న్యాయస్థానం.. మంగళవారం తీర్పు వెలువరించింది. గతంలో తీవ్ర నేర చరిత్ర ఉన్న చిన్నకుట్టికి మరణశిక్ష విధించిన కోర్టు.. మురుగేశన్‌కు 20 ఏళ్ళు, మునీశ్వరన్‌కు 13 ఏళ్ల చొప్పున జైలు శిక్ష విధించింది.

# మొజ్తబాకు విదేశాల్లో ఆస్తులున్నాయా ఇరాన్ ఏమందంటే..!



ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కి విదేశాల్లో ఆస్తులు ఉన్నట్లుగా పలు అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలపై ఆ దేశం స్పందించింది. తమ సుప్రీం లీడర్‌పై వస్తున్న ఈ వార్తలను తోసిపుచ్చింది. ఈ మేరకు స్పందించిన భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం.. అవన్నీ తప్పుడు వార్తలేనని, ఆ ప్రచారాలకు ఎటువంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. 'మా మాజీ సుప్రీం అయతుల్లా ఖమేనీ మాదిరిగానే ప్రస్తుత సుప్రీం మొజ్తబా కి కూడా ఇరాన్ వెలుపల గానీ, విదేశాల్లో గానీ ఎటువంటి ఆస్తులు లేవు. ఆయన నిరాడంబరమైన జీవితం గురించి ఇరాన్ ప్రజలకు బాగా తెలుసు. మొజ్తబాపై ఉన్న ప్రేమ, గౌరవంతోనే దేశ ప్రజలు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. ఆయనపై తప్పుడు ప్రచారం చేయాలనే ఉద్దేశంతో కావాలనే కొందరు ఇలాంటి కథలు అల్లుతున్నారు. వీటిలో ఎంతమాత్రమూ నిజం లేదు' అని ఇరాన్ రాయబార కార్యాలయం పేర్కొంది.

**తీవ్రరూపం దాల్చిన సౌదీ అరేబియా-హౌతీల పోరు**

లండన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయానికి ఎదురుగా మొజ్తబా ఖమేనీకి రెండు లగ్జరీ ఫ్లాట్లు ఉన్నాయంటూ ఇటీవల పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలు రాశాయి. 2014, 2016లో వివిధ మధ్యవర్తుల ద్వారా వాటిని కొనుగోలు చేసినట్లుగా పేర్కొన్నాయి. ప్రస్తుతం ఈ ఆస్తులను ఆయన విక్రయానికి పెట్టినట్లుగా వచ్చిన వార్తా కథనాలను భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం కొట్టిపారేసింది.

# ఘనంగా ఓయూలో 85వ స్నాతకోత్సవం..

**640 మందికి పీహెచ్‌డీ పట్టాలు.. 71 మందికి బంగారు పతకాలు..**

**ఉద్యోగాల కోసం వెతకకుండా.. ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా..**

ఉస్మానియా యూనివర్సిటీ, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 8 :
ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 85వ వార్షిక స్నాతకోత్సవం మంగళవారం ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. తెలంగాణ గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డా. కృష్ణ ఎం. ఎల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 640 మంది పరిశోధకులకు పీహెచ్‌డీ పట్టాలు, వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 71 మందికి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ విశ్వవిద్యాలయ వార్షిక నివేదికను సమర్పించారు. స్నాతకోత్సవంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ యువత ఉద్యోగాలు కోరుకునే వారిగా కాకుండా ఉద్యోగాలు కల్పించే వారిగా ఎదగాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, స్వయం ఆధారిత యువత అవసరమని పేర్కొన్నారు. యువతను మాదకద్రవ్యాల దుష్ప్రభావాల నుంచి రక్షించేందుకు సమాజం సమష్టిగా కృషి చేయాలని సూచించారు. దాదాపు 1,500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ చారిత్రక ప్రాంగణం తనను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. పీహెచ్‌డీ పట్టాలు,




బంగారు పతకాలు అందుకున్న విద్యార్థులను అభినందించడంతో పాటు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, పరిశోధనా పర్యవేక్షకుల కృషిని ప్రశంసించారు. ముఖ్య అతిథి డా. కృష్ణ ఎం. ఎల్లా మాట్లాడుతూ విద్యార్థతలకు మాత్రమే పరిమితం కాకుండా యువత నూతన ఆవిష్కరణలు, పారిశ్రామికత, సమాజ సమస్యలకు పరిష్కారాల దిశగా ఆలోచించాలని సూచించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులైన మాజీ ప్రధాని దివంగత పి.వి. నరసింహారావు, వ్యోమగామి రాకేశ్ శర్మ, ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనెగల్, మాజీ ఆర్‌బీఐ గవర్నర్ డా. వై.వి. రెడ్డి తదితరుల వారసత్వాన్ని ప్రస్తుత విద్యార్థులు కొనసాగించాలని అన్నారు. మాతృభాషలో విద్యాభ్యాసానికి ప్రాధాన్యం ఇవ్వాలని, కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతలను అభ్యసనం, పరిశోధన, సృజనాత్మకతకు వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ విభాగంలో ఎస్టీ విద్యార్థి సమర్పించిన ఉత్తమ పీహెచ్‌డీ




థీసిస్‌కు తెలంగాణ గవర్నర్ గోల్డ్ మెడల్ సహా మొత్తం 71 బంగారు పతకాలను అందజేశారు. కళలు, వాణిజ్యం, విద్య, ఇంజినీరింగ్, ఇన్ఫర్మాటిక్స్, న్యాయ, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, సైన్స్, సోషల్ సైన్సెస్, టెక్నాలజీ తదితర విభాగాలకు చెందిన 640 మంది డాక్టరల్ పరిశోధకులు పట్టాలు అందుకున్నారు. ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మోలుగారం మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు, పరిశోధన, ఆవిష్కరణలు, సంస్థాగత అభివృద్ధికి ఓయూ నిరంతరం కృషి చేస్తోందన్నారు. మారుతున్న ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేలా విద్యార్థులు, పరిశోధకులను తీర్చిదిద్దడంతో పాటు పరిశోధన ఫలితాలు సమాజానికి ఉపయోగపడేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఓయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, డీన్లు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విశిష్ట అతిథులు పాల్గొన్నారు.

# కష్టాలను దాటి.. డాక్టరేట్ సాధించిన ఆంజనేయులు

నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్
హాలియా: హాలియా ప్రాంతానికి చెందిన విద్యావేత్త, శ్రీ శ్లోకా స్కూల్స్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకుని అరుదైన ఘనత సాధించారు.

హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా ఆంజనేయులు డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత్ బయోటెక్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి కుమార్ ములుగారం తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య శాస్త్ర విభాగంలో పరిశోధన పూర్తి చేసినందుకు ఆంజనేయులుకు ఈ డాక్టరేట్ లభించింది. ఈ ఘనత పట్ల ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు, విద్యావేత్తలు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.




హాలియా ప్రాంతానికి చెందిన ఆంజనేయులు సామాజికంగా వెనుకబడిన వర్గానికి చెందిన సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి ఎన్నో కష్టాలను అధిగమిస్తూ విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారు. పట్టుదల, కృషి, విద్యపై ఉన్న ఆసక్తితో ఉన్నత స్థాయికి ఎదిగి ప్రస్తుతం శ్రీ శ్లోకా స్కూల్స్ చైర్మన్‌గా విద్యారంగంలో సేవలందిస్తున్నారు.

సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించే స్థాయికి చేరుకోవడం యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక పరిమితులు ఉన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆంజనేయుల విజయగాథ నిరూపిస్తోందన్నారు.

డాక్టరేట్ సాధించిన కుకుడాల ఆంజనేయులను పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# బలరాం నాయక్‌కు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్08
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌ను నియమించాలని ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ లో ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి జేఏసీ చైర్మన్ రవీందర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బంజారా సామాజిక వర్గానికి సుమారు 15 కోట్ల జనాభా ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రభుత్వం అధికారికంగా 25 లక్షల మంది బంజారాలను గుర్తించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో లంబాడ, బంజారా వర్గాల ప్రజలు కీలకంగా వ్యవహరించారని తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో ఈ సామాజిక వర్గానికి తగిన గౌరవం, ప్రాధాన్యత, మంత్రి పదవి



దక్కలేదని అన్నారు.

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులు ఆలోచించి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోరిక బలరాం నాయక్‌ను టీపీసీసీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించాలని కోరారు. దేశవ్యాప్తంగా ఉన్న బంజారా వర్గానికి కాంగ్రెస్ పార్టీలో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవులు కల్పించిందని, ఎస్టీ వర్గానికి ఇప్పటివరకు ఆ అవకాశం దక్కలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉన్న బలరాం నాయక్‌కు టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని లంబాడీ సంఘాల తరఫున కోరారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రవి నాయక్, ప్రవీణ్ నాయక్ మాలోత్, సురేష్ నాయక్, గోపి నాయక్, స్నేహ, స్వప్న, రమేష్, ప్రకాష్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకురాలు రుక్మిణిబాయి, టీఆర్‌పీఎస్ నాయకురాలు సంధ్యాబాయి, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు కొర్ర లక్పతి, చందులాల్ రాథోడ్, భూక్య భాస్కర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, రంగాలాల్ నాయక్, గుగులోతు శ్రీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలో పాల్గొన్న పల్లెర్ల సిపిఐ నేతలు



త్రినెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు08:
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఏఐవైఎఫ్ మూడోవ రాష్ట్ర మహాసభలో పాల్గొన్న పల్లెర్ల సిపిఐ నేతలు ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి దుర్గపతి నర్సయ్య మాట్లాడుతూ యువత సమస్యలపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణకు రూపకల్పన చేయనున్న సందర్భంగా యువత ఐక్యతే మన బలం యువత హక్కుల సాధనే మన లక్ష్యం యువత రాజకీయంలో పాల్గొనలనీ జిందాబాద్ యువజన ఉద్యమం వర్ధిల్లాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు కిష్టయ్య లింగయ్య గోపాల్ రాములు వెంకటేష్ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బి స్మార్ట్ పోచంపల్లి అధ్యక్షులుగా లింగా స్వామి

**నియామక పత్రం అందించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జలందర్ రెడ్డి**

త్రినెట్ న్యూస్,యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు 08:
బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి అధ్యక్షతన పోచంపల్లి మండల కమిటీ అధ్యక్షులుగా చెరుకు లింగస్వామి సెక్రటరీగా బుగ్గ లింగస్వామి కోశాధికారిగా ఎన్ సజీవ్ కుమార్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్స్ పాఠశాలలో ఎదుర్కొంటున్న



సమస్యలను పరిష్కరిస్తామని వారికి అండగా ఉండి అన్ని రకాలు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతు నాపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని పాఠశాలల సమర్థవంతంగా నిర్వహించేందుకు వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి చిట్టిబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నోముల బసవ రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణంరాజు, మల్లేశం,రావుల జంగయ్య, జానీ,వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి రిమాండ్ తిరస్కరణ

హైదరాబాద్: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు (ఘ్ము మీుఃస్త్రబ), నవీన్‌కుమార్‌రెడ్డి (చీుజవవఅ ఖబఝీుతీ =వఃఎఎ)ల రిమాండ్‌ను నాంపల్లి కోర్టు తిరస్కరించింది. ఇద్దరు ఎమ్మెల్సీలు పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. ఈ ఇద్దరిని పోలీసులు మంగళవారం ఉదయం అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కులం పేరుతో పాటు, అసభ్య పదజాలంతో దూషించారని స్పీకర్ ఓఎస్డీ పొల్లెపల్లి వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై సైఫాబాద్ పీఎస్‌లో కేసు నమోదైంది. అనంతరం వారిని కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్‌ను తిరస్కరించింది.



# ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నాయకులు





త్రినెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు08:
బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డిని హైదరాబాద్ వనస్థలిపురంలోని వారి నివాసంలో ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు.


# రేవంత్ రెడ్డి నిరంకుశ విధానాలను నిరసిస్తూ భారీ నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



త్రినెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు 08:
బిఆర్ఎస్ శాసనసభ్యులను అసెంబ్లీ లోపలికి రానివ్వకుండా కర్కశంగా వ్యవహరించిన పోలీసులు మరియు మహిళా శాసనసభ్యుల చీర పట్టుకొని లాగి, వారిని గొంతు పట్టుకొని లాగిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిరకుంశ విధానాలను నిరసిస్తూ మునుగోడు నియోజకవర్గ కేంద్రములో భారీ నిరసన తెలిపిన మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, మహిళామణులు.

# మాస్ కమ్యూనికేషన్ లో రెండు స్వర్ణ పతకాలు సాధించిన ప్రాన్నుత..



ఉస్మానియా యూనివర్సిటీ, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 8 :
ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగంలో దాసి ప్రాన్నుత రెండు స్వర్ణ పతకాలు సాధించారు. మంగళవారం నిర్వహించిన ఓయూ 85వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్, ఓయూ చాన్స్ లర్ చేతుల మీదుగా ఆమె స్వర్ణ పతకాలు, అవార్డులను అందుకున్నారు. ఈ ఘనతతో ఆమె కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. పెద్దపల్లి జిల్లా కూనారం గ్రామానికి చెందిన ప్రాన్నుత ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్‌పూర్‌లో జన్మించారు. బెంగళూరు, వరంగల్ లోని కేంద్రీయ విద్యాలయాల్లో విద్యాభ్యాసం చేసిన ఆమె పదో తరగతి, ఇంటర్మీడియట్ లో టాపర్‌గా నిలిచారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరాఠ్వాడా విశ్వవిద్యాలయం (బిఏఎంయూ) లో గ్రాడ్యుయేషన్ లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాపర్‌గా నిలిచారు. ఆ తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో పీజీ పూర్తి చేశారు. ప్రాన్నుత మాజీ భారత వైమానిక దళ అధికారి దాసి ప్రభాకర్, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కల్పన దంపతుల కుమార్తె. దాసి ప్రభాకర్ భారత వైమానిక దళంలో సేవలందించడంతో పాటు కార్గిల్ యుద్ధంలోనూ పాల్గొన్నారు. దేశానికి అందించిన సేవలకు గుర్తింపుగా ఆయన పతకం అందుకున్నారు. తమ కుమార్తె రెండు స్వర్ణ పతకాలు సాధించడం కుటుంబానికి ఎంతో గర్వకారణమని తల్లిదండ్రులు తెలిపారు. ప్రాన్నుత సాధించిన విజయం క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు.

# ప్రతికంఠం కిష్ణమరాజు శతజయంతి:1926-2026

**అవినీతికి తావులేని పోలీస్, ఆత్మీయతకు నిలువెత్తు రూపం**





**ట్రైనెట్ న్యూస్,యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు08:** తెలుగు నేలపై నిజాయితీకి, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన పోలీస్ అధికారి ప్రతికంఠం కిష్ణమరాజు. వారి శత జయంతి (1926–2026) ఈ సంవత్సరం జరుపుకోవడం మనందరికీ గర్వకారణం.

జననం, బాల్యం, విద్యాభ్యాసం: పూర్వపు వరంగల్ జిల్లా, కోదూరు గ్రామం వీరి జన్మస్థలం. తల్లి రాధమ్మ, తండ్రి సోమరాజులకు జన్మించారు. ఐదుగురు అన్నదమ్ములు, ముగ్గురు చెల్లెళ్లతో కూడిన పెద్ద కుటుంబంలో ఒక అన్న, ముగ్గురు తమ్ముళ్లు వీరికి ఉన్నారు. ఆ రోజుల్లోనే విద్యను అభ్యసించడానికి జనగాం వెళ్లి, ఆ ప్రాంతంలోనే ప్రాథమిక విద్య పూర్తిచేసారు. హన్మకొండలో పదవ తరగతి ఇంటర్మీడియట్ పూర్తిచేసారు. మొదటి పట్టభద్రునిగా ఉస్మానియాలో డిగ్రి పూర్తి చేసి చరిత్ర సృష్టించారు. చదువు పట్ల వారికున్న తపన, ఆ రోజుల్లో డిగ్రీ పూర్తి చేయడం అనేది వారి పట్టుదలకు నిదర్శనం. తర్వాత న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు.

**పోలీస్ శాఖలో చెరగని ముద్ర:**
ఉద్యోగ జీవితంలో 1960 లో సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రారంభించి పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో వివిధ హోదాల్లో పనిచేసి, చివరకు అడిషనల్ ఎస్పీగా పదవీ విరమణ చేశారు. హైదరాబాద్ మూసారాంబాగ్ లో సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన కాలంలో ప్రజల నోటిలో "సర్కిల్ సాబ్"గా సుప్రసిద్ధులయ్యారు.ఆ కాలంలో పోలీస్ అంటేనే భయం. కానీ కిష్ణమరాజు దగ్గరకు వస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఉండేది. తన సర్వీస్ మొత్తం అవినీతికి ఏమాత్రం తావివ్వకుండా, నిజాయితీకి కట్టుబడి పనిచేశారు. లాఠీ కంటే మాటకే విలువ ఇచ్చే అధికారిగా,పెద్దలను గౌరవిస్తూ, చిన్నలను ఆదరిస్తూ అందరి మన్ననలు పొందారు. వీరు సర్వీస్ లో ఎన్నో క్లిష్టమైన కేసులకు పరిష్కారం చూపారు.వీరి పేరు పోలీసు శాఖలో రాష్ట్రపతి మెడల్ కు రికమెండ్ చేసారు.పదవి విరమణ తర్వాత న్యాయవాది గా హైకోర్టులో ప్రాక్టీస్ చేసారు.
వీరు ఆచార్య బిరుదరాజు రామరాజు సమకాలికుడు దగ్గరి బంధువు బాల్య స్నేహితులు.

**కుటుంబానికి పెద్ద దిక్కు, సమాజానికి మార్గదర్శి:**
ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో స్థిరపడిన తర్వాత కూడా తన మూలాలను మర్చిపోలేదు. తన కుటుంబ సభ్యులనే కాక, స్నేహితుల పిల్లలను సైతం చేరదీసి, వారికి ఆశ్రయం ఇచ్చి, చదువులు చెప్పించి, వారి జీవితాల్లో వెలుగు నింపారు. ఆయన ఇల్లు ఒక కుటుంబానికి ఆలయం, ఎందరికో ఆశ్రయం.
సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. తన స్వగ్రామం కోదూరు అభివృద్ధి కోసం, విద్య కోసం తన వంతు సహాయం అందిస్తూ ఉండేవారు.
శత జయంతి నివాళి: 1926 లో ప్రారంభమైన ఆ జీవన ప్రయాణం, ఒక వ్యక్తి జీవితం ఎలా ఉండాలో, ఒక అధికారి ఎలా నడుచుకోవాలో, ఒక పెద్ద ఎలా ఆదుకోవాలో నేటి తరానికి సజీవ పాఠం. కిష్ణమరాజు భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారు నాటిన నిజాయితీ, ఆత్మీయత, సేవా భావం అనే విత్తనాలు నేడు మన కుటుంబంలో వృక్షాలై ఉన్నాయి. ఈ శత జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మనసారా నివాళులర్పిస్తూ, వారి ఆశయాలను కొనసాగించడమే మనం వారికి ఇచ్చే నిజమైన గౌరవం.
కుటుంబ నేపథ్యం: వీరికి ముగ్గురు కుమార్తెలు ముగ్గురు కుమారులు పెద్దకుమార్తె విజయలక్ష్మి భర్త డా.దేవరాజు మదన్ మోహన్ రాజు వీరి కుటుంబం లండన్ లో స్థిరపడ్డారు వీరు ప్రముఖ వైద్యులు.రెండవ కుమార్తె వసుంధర భర్త బిరుదరాజు అశోక్ రాజు వీరు ఆర్ టీ సి డిపో మేనేజర్ గా రిటైర్ అయ్యారు.మూడవ కుమార్తె అరుంధతి భర్త డా.చెన్నమాధవుని దామోదర్ రాజు వ్యవసాయ శాఖలో ప్రముఖ సైంటిస్ట్ గా వున్నారు.
పెద్దకుమారుడు పద్మనాభ రాజు పోలీస్ డిపార్ట్మెంట్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వుండి ఇటీవల దివంగతులయ్యారు.
రెండవ కుమారుడు శ్యాం సుందర్ రాజు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా అమెరికాలో స్దిర పడ్డారు.మూడవ కుమారుడు గుణవర్ధన్ రాజు సాఫ్ట్వేర్ కంపెనీలో వైస్ ప్రెసిడెంట్ గా వున్నారు.జోహార్ ప్రతికంఠం కిష్ణమరాజుకి!అంటున్న ఆత్మకూరు(ఎం)మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు.

# వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో దడవాయిల పాత్ర కీలకమైనవి

**దడవాయి కార్మికులు ఐక్యంగా పోరాడితేనే సమస్యల పరిస్కారం**

**ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ డా. జి. సంజీవ రెడ్డి**





**రవీంద్ర భారతి, హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్ 9 :** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉన్న వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న దడవాయిల (తూకం) కార్మికుల పాత్ర కీలకమైనదని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంతో పాటు కనీస వేతనాలు చెల్లించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కరిస్తామని ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ డా. జి. సంజీవ రెడ్డి హామీ ఇచ్చారు. దడవాయిల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. హైదరాబాద్, రవీంద్ర భారతిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ దడవాయిల యూనియన్ (ఐ.ఎన్.టి.యు.సి) రాష్ట్ర సదస్సు నిర్వహించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి దాదాపు 1500 మంది దడవాయిల కార్మికులు పాల్గొన్న ఈ సదస్సులో డా. జి. సంజీవ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి కనీస వేతనాలు, పి.ఎఫ్, గ్రాటియుటి, ఈ.ఎస్.ఐ, ఆరోగ్య భీమా ఇతర సౌకర్యాలు పొందడానికి దడవాయి కార్మికులు అర్హులని, వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తానన్నారు. దడవాయి కార్మికులు ఐక్యంగా పోరాడితేనే సమస్యల పరిస్కారమైతాయని, ఐ.ఎన్.టి.యు.సి దడవాయి కార్మికులకు అండగా ఉంటూ వారికీ గౌరవం,
గుర్తింపు, సామజిక, ఉద్యోగ భద్రత కల్పనకై కృషి చేస్తుందని డా. జి.సంజీవరెడ్డి హామీ ఇచ్చారు. . మొగుళ్ళ రాజి రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు న్యాయమైన తూకం అందించే దడవాయిల కార్మికుల డిమాండ్లు కూడా న్యాయమైనవేనని అన్నారు. దడవాయిలకు మెరుగైన పని పరిస్థితులు, తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలుకై డా. జి.సంజీవరెడ్డి నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామన్నారు. వై. నాగన్న గౌడ్ మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న దడవాయిల కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని, చట్టం ప్రకారం వారికీ కనీస వేతనాలు, పి.ఎఫ్, గ్రాటియుటి, ఈ.ఎస్.ఐ, ఆరోగ్య భీమా అమలు చేయవచ్చునన్నారు.
దడవాయిల కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటానికి ఐ.ఎన్.టి.యు.సి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్, ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వై. నాగన్న గౌడ్, వి. భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. ఏ. జలీల్, కార్యదర్శి నల్ల సంజీవ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్ ల చైర్మన్లు రంగరెడ్డి, సతీష్, ఆనంద్ రావు పాటిల్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవి కుమార్ అతిథులుగా పాల్గొన్నారు . యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎస్. సురేందర్ రెడ్డి, ఎన్. రవి కుమార్, రాష్ట్ర నాయకులు బి. వీరన్న, సంజీవ్ కుమార్, సుదర్శన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బసంతాపురం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్






**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు08:**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బసంతపురం గ్రామాన్ని మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. బసంతాపురం గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద చేస్తున్నటువంటి సర్వే కార్యక్రమాన్ని సందర్శించి సర్వే చేసే విధానాన్ని తెలుసుకోవడం జరిగింది.అలాగే గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ని సందర్శించి అంగన్వాడి సెంటర్ విద్యార్థులతో మరియు స్కూలు విద్యార్థులతో మాట్లాడి సదుపాయాలు ఎలా ఉన్నాయని తెలుసుకొని టీచర్లను అభినందించడం జరిగింది.తర్వాత గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థకు మరియు అంగన్వాడీ భవనానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. బసంతాపురం గ్రామ ప్రజలు గ్రామంలో రేషన్ దుకాణం లేనందున పక్క గ్రామమైన కాల్వపల్లికి వెళ్లి తెచ్చుకుంటూ ఇబ్బందులు గురవుతున్నారని సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి తెలియజేయడంతో గ్రామానికి రేషన్ దుకాణం మంజూరు చేయాలని సంబంధిత అధికారితో మాట్లాడి హామీ ఇవ్వడం జరిగింది.తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సక్రమంగా జరుగుతూ ఉన్నాయని తెలుసుకున్నాను మరియు సర్వేలో భాగంగా రైతులు అధికారులకు సహకరిస్తున్న విధానం చాలా బాగుంది. ఏలాంటి ఆటంకం లేకుండా సర్వే జరుగుతుందని భావిస్తున్నాను అని మరియు రాజాపేట మండలంలో చిన్న గ్రామమైన బసంతాపురం చాలా ఆదర్శంగా కనిపిస్తుంది. అలాగే మీరు ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేయాలి అని సర్పంచ్ ని అభినందించడం జరిగింది. మరియు గ్రామంలోని యువకులు మెండు భాస్కర్ రెడ్డిని మరియు మెండు ఉపేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బసంతాపురం గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ గుల్లపల్లి రాజు గౌడ్ మరియు వార్డు మెంబర్లు మెండు ఉపేందర్ రెడ్డి, వడ్లకొండ మాధవి, గంధ మల్ల కవిత, వడ్లకొండ రాములమ్మ, ములకలపల్లి రమేష్ మరియు గ్రామ పెద్దలు మెండు మధుసూదన్ రెడ్డి, మెండు మహేంద్రరెడ్డి,మెండు చిన్నా నరసింహారెడ్డి, మెండు సాయికుమార్ రెడ్డి, గంధమల్ల బాలకృష్ణ గౌడ్, గుల్లపల్లి వినయ్ గౌడ్, వడ్లకొండ మహేష్ బాబు, వివో మెండు పల్లవి,తదితరులు పాల్గొనడం జరిగింది.

# భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర దివ్యాశీగుల విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ గోలి ప్రభాకర్ కి సన్మానం



**ట్రైనెట్ న్యూస్,యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు08:** బీజేపీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఉదయం హైదరాబాద్ లోని గోలి ప్రభాకర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏనుగు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ఉమ్మడి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నుండి రాష్ట్ర కార్యదర్శిగా మరియు బీజేపీ ప్రస్తుత తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జిగా పని చేసి 2009 లో బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు.పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ దివ్యాశీగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు.భవిష్యత్లో ప్రభాకర్ కి ఇంకా ఉన్నత పదవులు లభించాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో నాగం సత్తిరెడ్డి, బీమిడి తిరుమల రెడ్డి, మోత్కూర్ మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, పాండురంగ చారి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వారోత్సవాల్లో శోభ, అనితకు ఘన సన్మానం



**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
హాలియా: వాసవి వారోత్సవాలను పురస్కరించుకుని హాలియా వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి వనితా క్లబ్ చార్టర్డ్ ప్రెసిడెంట్ గార్లపాటి శోభ, మాజీ రీజియన్ సెక్రటరీ మారం అనితలను ఘనంగా సన్మానించారు.
వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శోభ, అనితలను శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు. వాసవి క్లబ్ ద్వారా మహిళా సాధికారతతో పాటు సమాజ సేవలో అందిస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు పాంపాటి నిర్మలాదేవి, కార్యదర్శి నీలా ఉష, కోశాధికారి నీలా పద్మతో పాటు వనితా క్లబ్ సభ్యులు సుకన్య, అనిత, పద్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.
అలాగే ఆర్యవైశ్య మహిళలు, వాసవి వనితా క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కెసిఆర్ ఫాం హౌస్ దగ్గరకు వెళ్లడం కాంగ్రెస్ పార్టీది పిరికిపంద చర్య



**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు08;**
బిఆర్ఎస్ పార్టీ మోటకొండూర్ సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీ నాయకుడైన కేసీఆర్ చావును కోరుకోవడం విడ్డూరంగా ఉంది. ఇదే కాంగ్రెస్ పార్టీకి దళితుల మీద ప్రేమ ఉంటే అంబేద్కర్ అభయస్తం కింద 25 లక్షలు ఇస్తామన్నారు. ఎంతమంది దళితులకు అమలు చేశారు.ఎంతమంది దళితులకు దళిత బంధు ఇచ్చినారు.దళిత డిక్లరేషన్లు ఏమైనాయి ఇంతవరకు.అలాగే ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్నారు.ఏ ప్రభుత్వం దళితులకు సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు వెయ్యలేదు.ఈ ప్రభుత్వం దళితుల మీద మొసలు కన్నీరు కారుస్తున్నారు. కాంగ్రెస్ గుండాలరా కెసిఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే యావత్ తెలంగాణ మొత్తం రణరంగమే.కాంగ్రెస్ నాయకులు కెసిఆర్ ఫామ్ హౌస్ దగ్గర ధర్నా గాని కెసిఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే బిఆర్ఎస్ పార్టీ దళిత నాయకులందరూ కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు చావు డప్పు మోగిస్తాం.అలాగే మంత్రుల, ఎమ్మెల్యేల ఇంటి ముందు చావు డప్పు మోగిస్తామని అన్నారు.

# ప్రైవేట్ వ్యక్తితో ధరణి రిజిస్ట్రేషన్లు

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు08:**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తహసీల్దార్ కార్యాలయంలో ధరణి రిజిస్ట్రేషన్లు చేస్తున్న ప్రైవేట్ వ్యక్తి జూనియర్ అసిస్టెంట్ లాగిన్ తో రిజిస్ట్రేషన్ చేస్తున్న వైనం అడిగితే ఆఫీసు ఉద్యోగినంటున్న ప్రైవేటు వ్యక్తి దగ్గరుండి రిజిస్ట్రేషన్లు చేయిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ పనిచేసే వాళ్లు లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తితో చేయిస్తున్నామంటున్న తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను

**•టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు08:
రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదే
రాజకీయ విభేదాల పేరుతో వ్యక్తిగత దూషణలు సమర్థనీయం కాదు
దళితుల పట్ల వివక్షపూరిత మనస్తత్వం మారాలి
స్పీకర్ పై అనుచిత వాఖ్యలు చేసిన తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

శాసనసభ స్పీకర్ వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై ఓ ఎమ్మెల్సీ అసభ్య, అనుచిత పదజాలంతో చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్. తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థతో పాటు శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసే చర్య అని ఆయన పేర్కొన్నారు.
రాజకీయ పార్టీల మధ్య, ప్రజాప్రతినిధుల మధ్య అభిప్రాయ భేదాలు ఉండటం సహజమేనని, ప్రభుత్వ విధానాలను విమర్శించే హక్కు ప్రతి ప్రజాప్రతినిధికి ఉంటుందని ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అయితే రాజకీయ విభేదాలను వ్యక్తిగత దూషణలకు తీసుకెళ్లడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి కనీస బాధ్యత అని పేర్కొన్నారు.
దళితుల పట్ల వివక్షకు చరమగీతం
ప్రత్యేకంగా దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత రాజ్యాంగ పదవిలో కొనసాగుతున్న సమయంలో ఆయనను అవమానించేలా మాట్లాడటం అత్యంత ఆందోళనకరమని ఎమ్మెల్యే అన్నారు. దళితులు ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదిగి, అత్యున్నత పదవులను అలంకరిస్తున్నప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకర వ్యవహారశైలి కొనసాగడం బాధాకరమన్నారు.
“పదవి మారినా గౌరవం మారకూడదు..వ్యక్తి సామాజిక నేపథ్యం కాదు,రాజ్యాంగ పదవే ప్రజాస్వామ్యంలో ప్రధానమైనది. రాజ్యాంగ పదవులను గౌరవించడం అంటే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించడమే” అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.
స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు పూర్తవుతున్నా దళితుల పట్ల ఇలాంటి మానసిక వివక్ష కొనసాగడం సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అంశమని అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, గౌరవం కల్పించిందని, దళితులు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా వారిని చిన్నచూపు చూసే మనస్తత్వం మారాల్సిన అవసరం ఉందని చెప్పారు.
రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి
ఒక దళితుడు అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ అవమానకర వ్యాఖ్యలకు గురికావడం ఒక వ్యక్తికి జరిగిన అవమానంగా మాత్రమే చూడకూడదని, సమాజంలో ఇంకా కొనసాగుతున్న వివక్షపూరిత ఆలోచనా ధోరణికి ఇది నిదర్శనమని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రజాప్రతినిధులు తమ హోదా, బాధ్యతలను గుర్తించి సంయమనంతో మాట్లాడాలని, పరస్పర గౌరవాన్ని పాటించాలని సూచించారు.
శాసనసభ ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని, అలాంటి పవిత్రమైన వ్యవస్థలో వ్యక్తిగత దూషణలకు తావులేకుండా ప్రతి సభ్యుడు వ్యవహరించాలని ఆయన అన్నారు. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్షాలకు చెందిన ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని స్పష్టం చేశారు.
స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సదరు ఎమ్మెల్సీపై శాసనసభ నియమావళి ప్రకారం స్పీకర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాసనసభ గౌరవాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోళ్లకు ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు08:
జిల్లాలో వానాకాలం 2026-27 సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు చర్యలు తీసుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ వానాకాలం 2026-27లో జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని, ధాన్యం కొనుగోళ్ల కొరకు సంబంధిత ఏజెన్సీలతో ముందస్తు సమావేశాలు నిర్వహించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితులలోనూ లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయరాదని, ఎత్తైన ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చదునుగా ఉన్న అనుకూల ప్రదేశాలను ఎంపిక చేసి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలకు తరచుగా అడిగే ప్రశ్నలుపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు, కొనుగోలు విధానం తదితర అంశాలపై రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన మౌలిక వసతులు, ఇతర అవసరమైన సదుపాయాలను ముందుగానే సమకూర్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్


ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు08:
ఆమనగల్లు మున్సిపాలిటీ 8వ వార్డుకు చెందిన మద్దురి జంగమ్మ. ఇంటి నిర్మాణానికి అవసరమైన నిర్మాణ సామగ్రిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్. సహకారంతో. కౌన్సిలర్ రమేష్. అందజేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్.ఎనమల్ల రమేష్. సైదులు, అంజి, మహేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ తాండలో సర్ ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీఓ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు08:
అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న సర్ ప్రక్రియను మండల ఎంపీడీఓ జైరాం విజయ్. పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్. ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్,తో కలిసి సర్ ప్రక్రియ కొనసాగుతున్న తీరును పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జీపీఓ మనిల బిఎల్వోలు సరోజ, సరిత పాల్గొన్నారు. ఓటర్ల వివరాల పరిశీలన, నమోదు ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని అధికారులు సూచించారు.



## సింగరేణి సంస్థ పెగడపల్లి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంది,



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు08:
సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పెగడపల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ జీఎం సూర్యనారాయణ రాజు అన్నారు, మంగళవారం రోజున పెగడపల్లి గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి పనులు విషయమై పెగడపల్లి సర్పంచ్ రామగిరి రామన్నతో, కలసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు

# శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ వివరాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు08:
మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు 10.9.2026 అనగా బుధవారం ఉదయం 10 గంటలకు దుర్గి మండలం శ్యామరాజుపురం గ్రామంలో జరిగే నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10.30 గంటలకు దుర్గి మండలం శ్యామరాజుపురం గ్రామంలో నిర్వహించే నూతన పట్టాదారు పాస్ పుస్తకాల



పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు రెంటచింతల మండలం, మంచికల్లు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణాలకు జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11.30 నిమిషాలకు మంచికల్లు గ్రామంలో నిర్వహించే నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున అధిక సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని మాచర్ల శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

# ఒకే కుటుంబంలో ముగ్గురికి ఉస్మానియా నుంచి పీహెచ్‌డీలు


హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్08
ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రతిష్ఠాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాలు అందుకుని అరుదైన ఘనత సాధించారు. నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధికి చెందిన కుకుడాల ఆంజనేయులు, కుకుడాల హైమావతి, కుకుడాల బాలకృష్ణలు మంగళవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టాలు అందుకున్నారు.
భారత్ బయోటెక్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం చేతుల మీదుగా వారికి పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం చేశారు. కుకుడాల ఆంజనేయులు కామర్స్ విభాగంలో, కుకుడాల హైమావతి వృక్షశాస్త్రంలో, కుకుడాల బాలకృష్ణ సామాజిక శాస్త్రం (సోషియాలజీ)లో పరిశోధనలు పూర్తి చేసి డాక్టరేట్ పొందారు.కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ మొక్కవోని దీక్షతో ఉన్నత విద్యను అభ్యసించామని వారు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి అత్యున్నత



విద్యా పట్టా అందుకోవడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు ప్రస్తుతం ఆంజనేయులు హాలియా పట్టణంలోని శ్రీశ్లోక పాఠశాల ఛైర్మన్‌గా, హైమావతి అనుముల కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌గా, బాలకృష్ణ నల్గొండ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.
తమ పరిశోధనలకు నిరంతరం ప్రోత్సాహం అందించిన ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఒకే కుటుంబంలో ముగ్గురు ఒకేసారి పీహెచ్‌డీలు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి -- కుర్మేడు సర్పంచ్ చేన్నమ్మ, లాలయ్య

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు08:
శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా చింతపల్లి మండలం కుర్మేడు గ్రామ ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ కంబాలపల్లి చేన్నమ్మ, లాలయ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో, ఐకమత్య భావంతో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ దేవత అయిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని, యువతకు మంచి భవిష్యత్తు, విద్యార్థులకు విద్యాభివృద్ధి, మహిళలకు సౌభాగ్యం కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. గ్రామ ప్రజలందరూ పరస్పర సహకారంతో, సామరస్య వాతావరణంలో బోనాల వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఇంటిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతూ కుర్మేడు గ్రామ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.




# ఆరు నెలలుగా వెలగని స్ట్రీట్ లైట్లు




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు08:
సాయిబాబా కాలనీ పార్కు పక్కన స్ట్రీట్ లైట్లు దాదాపు ఆరు నెలల నుండి వెలగడం లేదు ఇట్టి విషయము చాలాసార్లు చెప్పడం జరిగింది పై అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోలేదు కావున వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా వినాయక ఉత్సవాలు ఈ యొక్క పార్కులో జరుగుతాయి కాబట్టి వెంటనే స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించగలరని సాయిబాబా కాలనీవాసులు కోరుచున్నారు

# గోడకొండ్లలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు08:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలో మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య లబ్ధిదారులకు తొలి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారుతుందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా అందేలా ఈ కార్డులు దోహదపడతాయని తెలిపారు. గ్రామ ప్రజలు తమ వివరాలను సరిచూసుకొని కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, పాలకమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాలి

**స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుపై చర్యలు తీసుకోవాలి: కత్తి రవీందర్ రెడ్డి**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు08:
శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఏమాత్రం శోభనీయంగా లేవని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ అనేది రాజ్యాంగం కల్పించిన కీలకమైన పదవి అని ఆ పదవిలో ఉన్న వ్యక్తిని ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడటం ప్రజాస్వామ్య సంప్రదాయాలను దెబ్బతీసే విధంగా ఉందని అన్నారు. రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉన్నా రాజ్యాంగబద్ధ పదవుల గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులే హద్దులు దాటి వ్యాఖ్యలు చేయడం సరికాదని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.ముఖ్యంగా దళిత నేతను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సామాజికంగా కూడా ఆందోళన కలిగించే అంశమని అన్నారు.శాసనమండలి ప్రతిష్ట ప్రజాస్వామ్య విలువలను దృష్టిలో ఉంచు చర్యలు తీసుకోవడంతో పాటు తాత మధును శాసనమండలి నుంచి సస్పెండ్ చేయాలని కత్తి రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మిల్లర్లు బియ్యాన్ని త్వరగా ప్రభుత్వానికి అందించాలి,

- భీమారంలో సమగ్ర ఓటర్ సర్వే పరిశీలన,
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు08:**
రైస్ మిల్లర్లు తమకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా బియ్యాన్ని త్వరగా అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం అంకుశాపూర్ గ్రామంలో గల సమతా రైస్ మిల్ ను ఆకస్మికంగా సందర్శించి రైస్ మిల్లు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతుల సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి సేకరించిన ధాన్యాన్ని సామర్థ్యానికి అనుగుణంగా రైస్ మిల్లులకు కేటాయించడం జరిగిందని, రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భీమారం మండలంలోని మద్దికల్ గ్రామాన్ని సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ప్రతి రోజు తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని తెలిపారు. నీటి నిల్వలు లేకుండా శుభ్రపరచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేయాలని, నిర్దేశిత విస్తీర్ణంలో నిర్మించిన ఇండ్లకు మాత్రమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామంలో కొంతమంది రైతులు వరి సాగు చేయడాన్ని గమనించి వారితో మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. పంట సాగుకు బోర్లు, చెరువు అందుబాటులో ఉండడంతో వరి సాగు చేస్తున్నామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్ లలో వివరాలు నమోదు చేస్తూ సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రీ సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆరేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, విచారణ కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచించారు. 6వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి స్వయంగా వారికి పాఠ్యాంశాలు బోధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని సందర్శించి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమాలలో మండల తహసిల్దార్ సదానందం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటకు నష్టం చేస్తున్న కాండం తొలిచేపురుగు

- --రైతులు జాగ్రత్తగా కనిపెట్టాలి
- --నివారణకు వ్యవసాయాధికారులను సంప్రదించాలి
- -- వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్



**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు08:**
ప్రస్తుతం వరి పంటలో కాండం తొలిచే పురుగు (స్టెమ్ బోరర్) మరియు ఉల్లికోడు సమస్య అధికంగా ఉందని వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ సూచించారు.

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెళ్ళ గ్రామంలో పంట పొలాలను ఆయన మంగళవారం సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు.ప్రస్తుతం వరి పంట పీలక, చిరు పొట్ట దశలో ఉండగా, ఈ దశలో కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పురుగు ఆశించినప్పుడు వరి మొక్క మధ్య కాడలోకి ప్రవేశించి పంటకు నష్టం కలిగిస్తుందని వివరించారు. పీలక దశలో పురుగు ఆశించినట్టయితే మధ్య కాడ ఎండిపోవడంతో పాటు హార్ట్‌బ్లైట్ లక్షణం కనిపిస్తుందని చెప్పారు.మొక్కను లాగితే సులభంగా బయటకు రావడం, కాండంలో పురుగు లేదా దాని విసర్జన పదార్థాలు కనిపించడం వంటి లక్షణాలను రైతులు గుర్తించాలని సూచించారు.అవసరానికి మించి లేదా విచక్షణారహితంగా పిచికారీ చేయకుండా, సూచించిన మందులను మాత్రమే వినియోగించాలని తెలిపారు. పొలాల్లో అధికంగా నత్రజని ఎరువులు ఉపయోగించకుండా సమతుల్య ఎరువుల యాజమాన్యాన్ని పాటించాలని సూచించారు.పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు/ఎకరం, క్లోరంట్రానిలిప్రోల్ 60 మి.లీ./ఎకరం లేదా ఇథోఫెన్‌ప్రాక్స్ 120 మి.లీ./ఎకరం చొప్పున పిచికారీ చేసుకోవడం ద్వారా పురుగు ఉధృతిని నియంత్రించవచ్చని తెలిపారు.అలాగే ఉల్లికోడు నివారణకు తయామెథక్సం 25 శాతం డబ్ల్యూ జి ఎకరానికి 40గ్రా చొప్పున లేదా ఫిప్రోనిల్ 5 శాతయాజ ఎస్సీ 2మీ.లీ/ లీటర్ నీటికి పిచికారి చేయాలని సూచించారు.రైతులు పంటను నిరంతరం పరిశీలిస్తూ, పురుగు లక్షణాలు కనిపించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడి పట్ల బిఆర్ఎస్ నిరసనలు

- --హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా, ర్యాలీ
- --పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్





**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు08:**
తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు అమానుషంగా వ్యవహరించాలని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా, నిరసన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళా నాయకులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తుంటే వారిని పోలీసులతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు.

ముఖ్యంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా పోలీసులు దురుసుగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగిన విషయమని అన్నారు.

“అసెంబ్లీ సాక్షిగా మహిళా ప్రజాప్రతినిధుల పట్ల ఇలాంటి ప్రవర్తన జరగడం తెలంగాణ సమాజం సిగ్గుపడే విషయం. మహిళలకు గౌరవం ఇస్తామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం.. ఒకవైపు మహిళా సాధికారత గురించి మాట్లాడుతూనే మరోవైపు మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులతో ఇలా వ్యవహరించడం బాధాకరమని అని సతీష్ కుమార్ ప్రశ్నించారు.

మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనకు ప్రతి మహిళా సమాజం స్పందించాలని, మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటన కేవలం బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన విషయం కాదని, ప్రజాస్వామ్యాన్ని, మహిళా గౌరవాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అంశమని సతీష్ కుమార్ అన్నారు.

ప్రజల చేత ఎన్నుకోబడిన మహిళా ప్రజాప్రతినిధులకే రక్షణ, గౌరవం లేకపోతే రాష్ట్రంలోని సామాన్య మహిళలకు ఈ ప్రభుత్వం ఏ విధంగా భరోసా కల్పిస్తుందని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే వారిని అడ్డుకోవడం ద్వారా మహిళల గొంతుకను కూడా అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు.

సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు ప్రజల్లోకి బీఆర్ఎస్ పోరుబాట

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీల అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వరుస నిరసన కార్యక్రమాలు చేపట్టామని సతీష్ కుమార్ తెలిపారు.నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలిపారు.

రైతుల సమస్యలు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్, రైతు సంక్షేమం, మహిళలకు ఇచ్చిన హామీలు, యువతకు సంబంధించిన అంశాలు తదితర ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెస్తాం

“సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు వరుసగా నిర్వహించిన కార్యక్రమాలతో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. అయినా ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం. ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే వరకు, ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదు” అని వొడితల సతీష్ కుమార్ స్పష్టం చేశారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నించే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీలో అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను దాచిపెట్టలేరని అన్నారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది ప్రభుత్వం తప్ప పోలీసులు కాదని వ్యాఖ్యానించారు.

“ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం అంటే ప్రజల గొంతును అడ్డుకోవడమే. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలి. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. లేదంటే ప్రజలతో కలిసి బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుంది” అని వొడితల సతీష్ కుమార్ హెచ్చరించారు.

హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన భారీ ధర్నా అనంతరం చేపట్టిన నిరసన ర్యాలీలో మహిళలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువత,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# గణేష్ ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులకు పోలీసుల అవగాహన సమావేశం





**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు08:**
గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలతో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి మాట్లాడుతూ ఉన్నతాధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను వివరించారు. విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులు, ట్రాఫిక్ నియంత్రణ, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి కోరారు. సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై దాడి యత్నాన్ని ఖండిస్తూ పోలీసులకు ఫిర్యాదు



**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు08:**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఫామ్‌హౌస్‌పై కాంగ్రెస్ నాయకులు దాడికి యత్నించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ చింతపల్లి మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి సోమవారం చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దొంతం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి నివాసంపై దాడికి ప్రయత్నించడం పూర్తిగా అప్రజాస్వామిక చర్య అని అన్నారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణిని విరమించి రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అలాగే కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే కె. శంకరయ్యపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, ధేన్యతండ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్, సిమర్ల శ్రీను యాదవ్, దండేటికార్ ప్రసాద్, దాస్ నాయక్, వింజమూరి అబ్బయ్య, నల్ల శంకర్, చందర్ నాయక్, ధన్‌రాజ్, ఆరెకంటి జంగయ్య, వింజమూరి లక్ష్మయ్య, వింజమూరి కళ్యాణ్, నర్సింహా, వింజమూరి శంకర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# సబితా ఇంద్రారెడ్డిపై ఘటనకు నిరసనగా అట్టుడికిన మహేశ్వరం

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణుల డిమాండ్





**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు08:**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై అసెంబ్లీ సాక్షిగా జరిగిన ఘటనకు నిరసనగా మహేశ్వరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాయి. నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు భారీ సంఖ్యలో పాల్గొని ఘటనను తీవ్రంగా ఖండించారు.

మహిళా ప్రజాప్రతినిధిపై అనుచితంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నాయకులు మండిపడ్డారు. ప్రజా జీవితంలో ఉన్న మహిళల గౌరవానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఘటనకు బాధ్యులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

“ఇది కేవలం ఒక నాయకురాలికి జరిగిన అవమానం కాదు” అని నాయకులు పేర్కొన్నారు. రాజకీయ భేదాలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే చర్యలకు తావు ఉండకూడదన్నారు. మహిళా ఎమ్మెల్యేల గౌరవం, ప్రజాస్వామ్య విలువలు, ప్రజాప్రతినిధుల పట్ల మర్యాదను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.మహేశ్వరం గడ్డ నుంచి ఒక్కటే నినాదం–
-- మహిళా గౌరవాన్ని కాపాడాలి.. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలి.. అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజల గొంతు వినిపించాలి!

# గణేష్ ఉత్సవ నిర్వహణలో నిబంధనలు ఎస్పీ

**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు08:**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు గణేష్ ఉత్సవాల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని మండపాల నిర్వాహకులకు స్పష్టం చేశారు సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల నిర్వాహకులు స్థానిక కౌన్సిలర్లతో పోలీసుల సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత ఏడాది నిమజ్జనం సందర్భంగా జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించారని తెలిపారు ఇబ్బందులకు పాల్పడిన వారిపై ఎనిమిది కేసులు నమోదు చేసినట్లు చెప్పారు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

# తెలంగాణ వెలుగులకు సింగరేణి భరోసా

**స్వరాష్ట్ర విద్యుత్ అవసరాలకే 90 శాతం సరఫరా**

**దేశం నలుమూలల నుంచి సింగరేణి బొగ్గు కోసం వినతులు..**

**అయినా తెలంగాణ అవసరాలకే ప్రాధాన్యం**

**ఆగస్టులో విద్యుత్ రంగానికి 40.51 లక్షల టన్నుల బొగ్గు..**

**అందులో తెలంగాణకే 36.26 లక్షల టన్నులు**



దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరుగుతూ.. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు అవసరాలు అధికమవుతున్న వేళ సింగరేణి సంస్థ స్వరాష్ట్రమైన తెలంగాణకు అండగా నిలుస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో దేశంలోని పలు విద్యుత్ సంస్థలు సింగరేణి వైపు చూస్తూ.. 'మాకూ బొగ్గు సరఫరా చేయండి' అంటూ కోరుతున్నాయి. సింగరేణి బొగ్గుకు ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ సంస్థ మాత్రం తెలంగాణ విద్యుత్ అవసరాలకే తొలి ప్రాధాన్యం ఇస్తోంది.

రాష్ట్రంలో నిరంతరాయ విద్యుత్ సరఫరాకు భరోసా కల్పించాలన్న ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణలోని విద్యుత్ కేంద్రాలకు సింగరేణి నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేస్తోంది. కీలక సమయాల్లో విద్యుత్ రంగానికి అండగా నిలుస్తూ రాష్ట్ర పారిశ్రామిక, ఆర్థిక ప్రగతికి చోదకశక్తిగా మారుతోంది.

ఇతర రాష్ట్రాలకు బొగ్గు విక్రయం ద్వారా వాణిజ్య అవకాశాలు ఉన్నప్పటికీ.. 'సంస్థ వాణిజ్య ప్రయోజనాల కన్నా స్వరాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం' అన్న విధానంతో ఉత్పత్తి చేసిన బొగ్గులో తెలంగాణ అవసరాలకే సింహభాగం కేటాయిస్తూ తద్వారా రాష్ట్ర విద్యుత్ రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న తీరుపై ప్రత్యేక కథనం.

ప్రతీ పది టన్నుల్లో తొమ్మిది టన్నులు తెలంగాణకే!

సింగరేణి సంస్థ తాను ఉత్పత్తి చేసిన బొగ్గును దీర్ఘకాలిక ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలకు సరఫరా చేస్తూ వస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన పలు విద్యుత్ సంస్థలకు కొన్ని దశాబ్దాలుగా బొగ్గు రవాణా చేస్తూ ఆయా రాష్ట్రాల ఇంధన అవసరాలను తీరుస్తోంది.

అయితే దేశంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షాకాలంలోనూ విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ విద్యుత్ అవసరాలకు సింగరేణి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. విద్యుత్ రంగానికి సరఫరా చేస్తున్న ప్రతీ పది టన్నుల బొగ్గులో దాదాపు తొమ్మిది టన్నులు తెలంగాణలోని విద్యుత్ కేంద్రాలకే చేరుతుండటం విశేషం.

గత నెలలో (ఆగస్టులో) సింగరేణి 40,51,312 టన్నుల బొగ్గును దేశంలోని విద్యుత్ సంస్థలకు సరఫరా చేయగా.. అందులో 36,25,937 టన్నుల బొగ్గును తెలంగాణలో ఉన్న విద్యుత్ సంస్థలకు రవాణా చేయడం జరిగింది. అంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జెన్ కోలకు దాదాపు 90 శాతం సరఫరా జరిగింది. సగటున ఒక రోజుకు 1,30,687 టన్నుల బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తుండగా.. తెలంగాణ థర్మల్ కేంద్రాలకు సగటున రోజుకు 1,16,966 టన్నుల బొగ్గును అందిస్తూ రాష్ట్ర ఇంధన అవసరాలు తీరుస్తోంది.

**అత్యధికంగా టీజీ జెన్ కోకు 50 శాతం బొగ్గు...**

గత నెలలో కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రానికి 6,99,661 టన్నుల బొగ్గును 179 రేకుల ద్వారా సరఫరా చేయడం జరిగింది. సగటున రోజుకు 22,570 టన్నుల చొప్పున సగటున రోజుకు ఆరు రేకుల ద్వారా రవాణా జరిగింది.

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి 7,99,017 టన్నుల బొగ్గును 203 రేకుల ద్వారా సరఫరా చేయడం జరిగింది. ఈ లెక్కన సగటున రోజుకు 25,775 టన్నుల బొగ్గు సగటున రోజున 7 రేకుల ద్వారా రవాణా అయింది.

భూపాలపల్లి లోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ కు 1,02,959 టన్నుల బొగ్గును రవాణా చేసింది. కాగా భద్రాద్రి థర్మల్ ప్లాంట్ కు 4,14,719 టన్నుల బొగ్గును సగటున రోజుకు 13,378 టన్నుల చొప్పున బొగ్గును రవాణా చేయడం జరిగింది.

మొత్తం మీద చూస్తే తెలంగాణ జెన్కోకు గత నెలలో 382 రైల్వే రేకుల ద్వారా 20,16,356 టన్నుల బొగ్గును సింగరేణి సంస్థ రవాణా చేసింది. ఈ మొత్తం రాష్ట్రంలోని విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేసిన బొగ్గులో 50 శాతం కావడం విశేషం.

అలాగే రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చుతున్న రామగుండం ఎన్టీపీసీ ప్లాంట్లకు 7,28,164 టన్నుల బొగ్గును, అలాగే ఎన్టీపీసీ తెలంగాణ ప్లాంట్‌కు 4,15,839 టన్నుల బొగ్గును సరఫరా చేయడం జరిగింది.

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (జైపూర్)కు 4,65,579 టన్నుల బొగ్గును సరఫరా చేయడం జరిగింది.

**సింగరేణి బొగ్గు కోసం ఇతర రాష్ట్రాల వినతులు...**

దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలకు నిరంతర సరఫరా కీలకంగా మారింది. ఈ పరిస్థితుల్లో సింగరేణి బొగ్గుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా డిమాండ్ పెరుగుతోంది. కొన్నేళ్లుగా సింగరేణికి వినియోగదారుగా ఉన్న పశ్చిమబెంగాల్ లోని దామోదర వ్యాలీ కార్పొరేషన్ డీవీసీ నుంచి 1 మిలియన్ టన్నులు, దుర్గాపూర్ లోని ఎన్ టీ ఈసీఎల్ నుంచి 1.2 మిలియన్ టన్ను, ఎన్ఎస్‌పీసీఎల్--ఝుజ్జర్ (ఆరావళి) నుంచి 1 మిలియన్ టన్నుల, తమిళనాడులోని ఎన్‌టీఈసీఎల్ నుంచి 2 మిలియన్ టన్నుల బొగ్గుకు, ఇతర విద్యుత్ సంస్థలు తమకు సింగరేణి బొగ్గును రవాణా చేయాలని కోరుతున్నాయి.

బొగ్గుకు ఇంత తీవ్రమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో సింగరేణి సంస్థ దీనిని వ్యాపారాత్మకంగా మలుచుకునే అవకాశాలు ఉన్నప్పటికీ రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల డిమాండ్లను పక్కకు పెట్టి రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గును సరఫరా చేస్తుంది.

**రాష్ట్ర అవసరాలకు ఒడిశాలోని నైనీ బొగ్గు కూడా..**

ఒడిశాలో సింగరేణి సంస్థ ఉత్పత్తిని ప్రారంభించిన నైనీ బొగ్గు గని నుంచి కూడా బొగ్గును స్వరాష్ట్రానికి తరలిస్తోంది. ఇప్పటికే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఒక్కొక్కటి చొప్పున రైల్వే రేకుల ద్వారా బొగ్గును సరఫరా చేసింది. ఒడిశాలో రవాణా ఇబ్బందులు ఉన్నప్పటికీ రానున్న రోజుల్లోనూ మరింత బొగ్గు సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉంది. నైనీలో ప్రస్తుతం 15 లక్షల టన్నుల బొగ్గు వెలికితీయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ... కేవలం రాత్రి వేళలో మాత్రమే అక్కడ బొగ్గును రైల్వే సైడింగ్ వరకు రవాణా చేయడానికి అనుమతి ఉన్నందున ఎక్కువ పరిమాణంలో బొగ్గు సరఫరాను పెంచలేని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ ఉత్పత్తి చేస్తున్న నైనీ బొగ్గును కూడా రాష్ట్ర ప్రయోజనాలకు వినియోగిస్తోండటం గమనార్హం.

**ప్రత్యేక అధికారుల నియామకం ద్వారా నిరంతర రవాణాకు చర్యలు**

రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క గత కొద్ది నెలలుగా సింగరేణి సహా ఇంధన సంస్థలతో అత్యున్నత సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేసి తగినంత బొగ్గు సరఫరాపై మార్గనిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తి, రవాణాను క్రమంగా పెంచుతోంది. నాణ్యమైన బొగ్గును సకాలంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయటం కోసం సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అయిదుగురు ప్రత్యేక అధికారులను పర్యవేక్షణ కోసం నియమించారు. దీనితో తగినంత బొగ్గు ఉత్పత్తి జరగటమే కాక సకాలంలో సీహెచ్‌పీల ద్వారా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా అవుతోంది. ఇందుకు తగినన్ని రైల్వే రేకులను సమకూర్చుకోవడం, రవాణా చేయటం జరుగుతుంది. ఎల్‌నినో వల్ల రాష్ట్రంలోని విద్యుత్ డిమాండ్ గతంతో పోల్చితే పెరిగిన నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఇతర రాష్ట్రాలకు సరఫరాను తగ్గించడం జరిగింది.

# విద్యుత్ సంస్థలు పనిచేస్తున్న గిరిజన ఉద్యోగస్తుల సమస్యల సత్వర పరిష్కారం



విద్యుత్ సంస్థలు పనిచేస్తున్న గిరిజన ఉద్యోగస్తుల సమస్యల సత్వర పరిష్కారం కొరకు గౌరవ తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ డైరెక్టర్ జితేష్ వి పాటిల్ ఆరుగురు విద్యుత్తు శాఖలు పనిచేస్తున్న ఇంజనీర్లకు లిజనింగ్ ఆఫీసర్లుగా వ్యవహరించేందుకు గాను ఈరోజు ఆర్డర్ ను ఇవ్వడం జరిగింది

ఇట్టి ఉత్తర్వులు ఇచ్చినందుకుగాను గౌరవ ఎస్ పి డి సి ఎల్ సిఎండి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో గిరిజన ఉద్యోగస్తులు తప్పకుండా సంస్థ మను కూడా కొరకు తప్పకుండా పనిచేసే విధంగా సభ్యులను చైతన్య పరుస్తామని తెలియజేస్తూ మరియు గిరిజన ఉద్యోగస్తుల కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా మా వంతు కృషి చేస్తామని ప్రతి ఒక్కరికీ తెలియజేయడం జరిగింది

నేను అనగా డి కోటేశ్వరరావు రంగారెడ్డి జోన్ నందు డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ గా పనిచేస్తూ ఉద్యోగిగా మరియు సంస్థలు పనిచేస్తున్న తోటి ఉద్యోగస్తుల తో పాటు విద్యుత్ ప్రయోగదారులు ఎవరైనా విద్యుత్తు సంస్థ నుండి ఇబ్బందులు కు గురి అయిన సందర్భంలో వారి యొక్క సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చేయూతనిస్తున్నందుకు నేమ్ ఎంతో సంతోషపడుతూ సిఎండి నా పేరు కూడా ఉన్నందుకు చాలా సంతోషపడుతూ తప్పకుండా గౌరవ సీఎం డి గారి ఆలోచనలను అర్థం చేసుకొని సంస్థ మను కూడా కొరకు మరియు విద్యుత్ సంస్థ ప్రతిష్ట పెరిగే విధంగా తప్పకుండా కృషి చేస్తానని ఇందుమూలంగా తెలియజేస్తున్న మీ అందరి మిత్రుడు పవర్ కోటేశ్వరరావు

## ఆగస్టు 2026 నెలలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు ఎన్‌సిఆర్‌పి (చీజ=ూ) ద్వారా పలు ఫిర్యాదులు అందగా, వాటిలో 65 ఎఫ్ఐఆర్‌లు (ఖీX=ం) నమోదయ్యాయి.

ఆగస్టు 2026లో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్లలో భాగంగా హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు దేశవ్యాప్తంగా 7 వేర్వేరు రాష్ట్రాల నుండి 36 సైబర్ నేరాల కేసుల్లో 47 మంది నిందితులను అరెస్టు చేశారు. అలాగే బాధితులకు చెందిన రూ. 99,79,057/- మొత్తాన్ని విజయవంతంగా రీఫండ్ చేయించారు.

కేసుల స్వభావం: ఆగస్టు 2026లో అరెస్టు చేసిన 47 మంది నిందితుల వివరాలు: ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్: 16, ట్రేడింగ్ ఫ్రాడ్: 12, సోషల్ మీడియా: 07, ఓటీపీ ఫ్రాడ్: 03, ఇంపర్సనేషన్ (అనామక వేషధారణ): 03, జాబ్ ఫ్రాడ్: 02, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్: 02, ఏపీకే ఫ్రాడ్: 01, అడ్వర్టైజ్‌మెంట్ ఫ్రాడ్: 01.

అరెస్టయిన నిందితులు -- రాష్ట్రాల వారీగా: తెలంగాణ -- 15, ఆంధ్రప్రదేశ్ -- 14, ఢిల్లీ -- 08, మహారాష్ట్ర -- 04, కర్ణాటక -- 04, హర్యానా -- 01, ఉత్తరప్రదేశ్ -- 01.

స్వాధీనం చేసుకున్న ఆస్తి: మొబైల్ ఫోన్లు -- 28, చెక్ బుక్కులు -- 03, సిమ్ కార్డులు -- 03, డెబిట్ కార్డు -- 01, ల్యాప్‌టాప్ -- 01, రూటర్ -- 01, హార్డ్ డిస్క్ -- 01, యాపిల్ ఐ-పాడ్ -- 01.

రీఫండ్ వివరాలు (ఎం.ఓ వారీగా):

ఆగస్టు 2026 నెలకు సంబంధించిన రీఫండ్ నివేదిక:

క్రమ సంఖ్య: 1 । కేసులు: 25 । ఎం.ఓ (మోడస్‌రండి): ట్రేడింగ్ ఫ్రాడ్ । కోల్పోయిన మొత్తం: రూ. 17,05,09,741 । రీఫండ్ చేసిన మొత్తం: రూ. 57,96,021

క్రమ సంఖ్య: 2 । కేసులు: 4 । ఎం.ఓ: ఏపీకే ఫ్రాడ్ । కోల్పోయిన మొత్తం: రూ. 21,23,714 । రీఫండ్ చేసిన మొత్తం: రూ. 12,42,120

క్రమ సంఖ్య: 3 । కేసులు: 2 । ఎం.ఓ: బిజినెస్ ఫ్రాడ్ । కోల్పోయిన మొత్తం: రూ. 18,47,890 । రీఫండ్ చేసిన మొత్తం: రూ. 7,18,522

క్రమ సంఖ్య: 4 । కేసులు: 1 । ఎం.ఓ: అడ్వర్టైజ్‌మెంట్ ఫ్రాడ్ । కోల్పోయిన మొత్తం: రూ. 8,90,000 । రీఫండ్ చేసిన మొత్తం: రూ. 2,84,538

క్రమ సంఖ్య: 5 । కేసులు: 1 । ఎం.ఓ: క్రెడిట్ కార్డ్ । కోల్పోయిన మొత్తం: రూ. 3,87,855 । రీఫండ్ చేసిన మొత్తం: రూ. 3,87,856

క్రమ సంఖ్య: 6 । కేసులు: 1 । ఎం.ఓ: వాట్సాప్ డిపి ఫ్రాడ్ । కోల్పోయిన మొత్తం: రూ. 20,00,000 । రీఫండ్ చేసిన మొత్తం: రూ. 15,50,000

మొత్తం: కేసులు: 34 । కోల్పోయిన మొత్తం: రూ. 17,77,59,200 । రీఫండ్ చేసిన మొత్తం: రూ. 99,79,057

జోనల్ సైబర్ సెల్స్ (జజ) డేటా: జోనల్ సైబర్ సెల్స్‌కు 2,952 ఎన్‌సిఆర్‌పి అర్జీలు రాగా, అందులో 349 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. 16 కేసుల్లో 20 మందిని అరెస్టు చేసి, బాధితులకు రూ. 41,05,886/- రీఫండ్ చేయించారు.

సైబర్ పెట్రోల్ ఎన్‌ఫోర్స్‌మెంట్: ఆగస్టు నెలలో నిరంతర డిజిటల్ పర్యవేక్షణ, సమాచార ట్రాకింగ్ ద్వారా హైదరాబాద్ సైబర్ క్రైమ్ యూనిట్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో క్రియాశీలకంగా ఉన్న 231 సోషల్ మీడియా ప్రొఫైళ్లను గుర్తించింది. వ్యూస్, లైక్స్, ఫాలోవర్లు, సబ్‌స్క్రైబర్లు, మోనెటైజేషన్ పొందేందుకు పిల్లలతో అసభ్యకర, పరుష పదజాలాన్ని ఉపయోగించే వీడియోలను ప్రచారం చేస్తున్న 20 పెయిడ్ ప్రకటనలను నిలిపివేశారు. అలాగే పాత, అరుదైన నాణాలు, ?5 ట్రాక్టర్ నోట్లు, ?786 సీరియల్ నంబర్ నోట్ల విక్రయాలు, బెట్టింగ్ అంచనాలు, గ్యారెంటీ గెలుపు పేరిట జరుగుతున్న మోసపూరిత పథకాలను అడ్డుకున్నారు. అంతేకాకుండా మ్యారేజ్ బ్యూరోలు, ప్రైవేట్ వీడియో కాల్ సర్వీసులు, ఉద్యోగ అవకాశాల పేరిట ముందస్తు చెల్లింపులు, వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారాన్ని సేకరించే ప్రకటనలను కూడా గుర్తించారు. ఇటువంటి కార్యకలాపాలు పిల్లలను వేధించడానికి, ప్రజలను మోసం చేయడానికి, ఆర్థిక నష్టానికి, బ్లాక్‌మెయిలింగ్‌కు మరియు సోషల్ విలువలకు భంగం కలిగించడానికి దారితీస్తాయి. ఈ ప్రొఫైళ్లు, లింకులు, ప్రకటనలపై తగిన చర్యల కోసం ఆయా సోషల్ మీడియా సంస్థలకు నివేదించి, ఆ 231 ప్రొఫైళ్లను తొలగించేలా చూశారు.

అలాగే కొనసాగుతున్న సైబర్ పెట్రోలింగ్‌లో భాగంగా, భారతదేశంలోని వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ గేమింగ్, చట్టవిరుద్ధమైన బెట్టింగ్, నకిలీ పెట్టుబడి వెబ్‌సైట్‌లను ప్రోత్సహిస్తున్న 1317 సోషల్ మీడియా ప్రొఫైళ్లు, 2573 పెయిడ్ ప్రకటనలను గుర్తించి తొలగించారు. వీటిని ప్రచారం చేస్తున్న వారిపై 09 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

సి-మిత్ర (జ-వీఖ=ూ): ఆగస్టు 2026లో సి-మిత్ర ద్వారా బాధితులకు సహాయక చర్యలు అందించారు. బాధితులకు అవగాహన, మార్గదర్శకత్వం కోసం 2,043 కాల్స్ చేశారు. అందిన ఫిర్యాదుల ఆధారంగా 290 జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి త్వరితగతిన న్యాయపరమైన చర్యలు చేపట్టారు.

గుర్తించిన ముఖ్యమైన కేసులు:

1. ఎం.ఓ: ట్రేడింగ్ ఫ్రాడ్

కేసు వివరాలు: 28.02.2026న గోడిశాల కిష్టయ్య అబిడ్స్ బస్ స్టాండ్ నుండి బస్సులో ప్రయాణిస్తుండగా, అతని జియో మొబైల్ ఫోన్ (నెంబర్: 9912821221) పోయింది. ఆ తర్వాత బ్యాంక్‌కు వెళ్లగా, అతనికి తెలియకుండానే అతని బ్యాంక్ ఖాతా నుండి యుపిఐ (ఖూ×) ద్వారా అనధికారికంగా లావాదేవీలు జరిగినట్లు తెలిసింది. బాధితుడు ఎలాంటి యుపిఐ యాప్‌లను ఉపయోగించనట్లు తెలిపాడు. పోయిన ఫోన్, బ్యాంకింగ్ సమాచారాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దుర్వినియోగం చేయడం వల్ల బాధితుడు రూ. 25,50,750/- ఆర్థిక నష్టాన్ని చవిచూశాడు.

నమోదైన కేసు: క్రైమ్ నంబర్: 279/2026, 66 జ, 66 ఐ ×ు యాక్ట్ ఒ సెక్షన్ 318(4), 319(2) దీబీూ.

అరెస్టయిన నిందితులు:

శ్రీ ూ-1) మోసిన్ షేక్, తండ్రి: ముజీబ్ షేక్, వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: ఇ.నం: 11-18-69, భగత్ సింగ్ నగర్, సరూర్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ (సెల్: 9154040517).

శ్రీ ూ-2) బింగిన్ పల్లి వెంకట కృష్ణ, తండ్రి: బింగిన్ పల్లి శ్రీను, వయస్సు: 23 సంవత్సరాలు, వృత్తి: నిరుద్యోగి, నివాసం: గ్రీన్ పార్క్ కాలనీ రోడ్ నెం. 5, సరూర్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ (సెల్: 9398325253).

శ్రీ ూ-3) ఇతాడి సంతోష్, తండ్రి: సదానందం, వయస్సు: 22 సంవత్సరాలు, వృత్తి: నిరుద్యోగి, నివాసం: ఇ.నం: 320/ూ, తపోవనం కాలనీ, లింగోజిగూడ, రంగారెడ్డి, తెలంగాణ (సెల్: 6301167029).

స్వాధీనం చేసుకున్న ఆస్తి: మొబైల్ ఫోన్లు: 04.

ఎంఆర్ఎమ్ (మనీ రెస్టోరేషన్ మోడ్యూల్ - వీ=వీ): సైబర్ మోసాల్లో నిందితుల ఖాతాల్లో స్తంభింపజేసిన (ఫ్రీజ్ చేసిన) నిధులను

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీల (తాత మధు) రాజీనామా డిమాండ్ చేస్తూ గాంధీభవన్ వద్ద ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ధర్నా

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు టి. మధుసూదన్ నవీన్ కుమార్ రెడ్డి చేసిన అవమానకరమైన, దూషణాత్మక వ్యాఖ్యలను ఖండిస్తూ, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ మోతా రోహిత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు గాంధీభవన్ వద్ద ధర్నా నిర్వహించారు.

అటువంటి భాష గౌరవనీయ స్పీకర్ పదవి గౌరవానికి మరియు తెలంగాణ శాసనసభ గౌరవానికి భంగం కలిగించడమేనని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శ్రీ టి. మధుసూదన్ మరియు శ్రీ నవీన్ కుమార్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని, వారి వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ూ×జజ కార్యదర్శి మరియు తెలంగాణ ఇంచార్జ్ శ్రీ సచిన్ సావంత్ జీ, మాజీ కార్పొరేటర్లు గరిగంటి రమేష్, రమణ గౌడ్, సంగీత, శ్రీనివాస్ యాదవ్ మరియు పరమేశ్వరి సింగ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరిధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా, పవన్, రహమత్ అలీ, డివిజన్ అధ్యక్షులు మరియు ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు రాజ్యాంగ సంస్థలు మరియు ప్రభుత్వ పదవుల పట్ల గౌరవ మర్యాదలను పాటించాలని నాయకులు ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఆరోపించబడిన వ్యాఖ్యలకు బాధ్యత వహించాలని, సంబంధిత బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తక్షణ రాజీనామాను డిమాండ్ చేశారు.

తెలంగాణ శాసనసభ మరియు దాని స్పీకర్ గౌరవాన్ని కాపాడాలని, రాజ్యాంగ అధికారులపై అవమానకర వ్యాఖ్యలను సహించబోమని మోతా రోహిత్ ముదిరాజ్ అన్నారు.

## నిమ్స్ ఆసుపత్రి లో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని పరామర్శించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి

నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట మాజీ డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డిని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఇతర ముఖ్య నాయకులు పరామర్శించారు.

ఉదయం ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తల దాడిలో తూంకుంట నర్సారెడ్డి తీవ్రంగా గాయపడటంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఈ సందర్భంగా నర్సారెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న పీసీసీ చీఫ్, మంత్రులు మరియు నాయకులు.. ఆయనకు అందుతున్న వైద్య చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం నర్సారెడ్డి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, అవసరమైన వైద్య చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు.

తూంకుంట నర్సారెడ్డి పార్టీగా అండగా ఉంటుందని ,ఆయన త్వరగా కోలుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు.

## పోలీసు అభ్యర్థులకు వయోసడలింపు ఇవ్వాలి.

**పరీక్ష నిర్వహణలో మినహాయింపు అడగడంలేదు.**

**నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.**

**డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బిఆర్ఎస్.**


తెలంగాణ భవన్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని కలిసిన పోలీసు ఉద్యోగ అభ్యర్థులు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రెండేళ్ల వయో పరిమితి పెంచుతామని హామీ ఇచ్చి, 2024లో జీవో నెం 31 ద్వారా కానిస్టేబుల్ అభ్యర్థులకు 34 మరియు ఎస్సై అభ్యర్థులకు 37 ఏళ్ల వయస్సు గలవారికి అర్హత కల్పించారు.కానీ రెండేళ్ల తర్వాత జీవో 31 కాలపరిమితి ముగిసింది. ఈ రెండేళ్ల కాలపరిమితిలో ఎలాంటి పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్ రాలేదు. కానీ ప్రభుత్వం మాట నమ్మి,జీవో తెచ్చారన్న ఆశతో 33 ఏళ్లు నిండిన నిరుద్యోగ అభ్యర్థులంతా ఉద్యోగాలకు సిద్ధం అవుతున్నారు. ఇటీవల ఇపుడు కొత్తగా జీవో నెం 87 తెచ్చి మళ్లీ వయోసడలింపు ఇవ్వకుండానే 7 వేల పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. దీనివల్ల నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోతున్నారు. సుమారు 2 లక్షల మందికి పైగా నిరుద్యోగులకు అవకాశం లేకుండా పోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం సకాలంలో నోటిఫికేషన్ ఇవ్వకపోవడం వల్ల అభ్యర్థులకు నష్టం జరిగింది. కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తిరిగి వయోజనవిద్య సడలింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ అభ్యర్థులకు 36ఎస్సై అభ్యర్థులకు 38 ఏళ్ల వరకు అప్లై చేసుకునే అవకాశం కల్పించాలి. ప్రభుత్వం చేసిన తప్పుకు అభ్యర్థులను బలి చేయొద్దు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. అభ్యర్థులు ప్రిలిమినరీ పరీక్ష, ఫిజికల్ ఈవెంట్స్, మరియు ఫైనల్ పరీక్ష కు సంబంధించి ఎలాంటి మినహాయింపు అడగడం లేదు. కేవలం వయో సడలింపు మాత్రమే అడుగుతున్నారు. అది కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని మాత్రమే అడుగుతున్నారు. కావున హోం మంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలి. సాధారణ అభ్యర్థుల వలే వీరు కూడా,పరీక్ష ఫిజికల్ ఈవెంట్స్ ఫైనల్ పరీక్ష రాస్తారని అందులో మినహాయింపు అవసరం లేదని, నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత వయోసడలింపు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## 31 వార్డు కౌన్సిలర్ సతీష్ రెడ్డి ని సన్మానించిన జగ్గారెడ్డి, నిర్మల

**స్వచ్ఛ వాయు సర్వేక్షణ-2026 రాష్ట్ర స్థాయి అవార్డు కు ఎంపికైన సంగారెడ్డి మున్సిపాలిటీ 31 వ వార్డు**

**సంగారెడ్డి సెప్టెంబర్ 8 జన తెలంగాణ**




స్వచ్ఛ వాయు సర్వేక్షణ--2026లో రాష్ట్ర స్థాయిలో సంగారెడ్డి మున్సిపాలిటీకి గుర్తింపు లభించడంతోపాటు, 31వ వార్డుకు రూ.10 లక్షల రూపాయల రివార్డు లభించిన సందర్భంగా వార్డు కౌన్సిలర్ జగ్గరి సతీష్ రెడ్డి ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి లు సన్మానించారు.సంగారెడ్డి మున్సిపాలిటీలోని 31వ వార్డు కు సంబంధించి 100 శాతం డోర్ టు డోర్ కలెక్షన్, 60 శాతం సోర్స్ సెగ్రిగేషన్, వార్డుల్లో గ్రీన్ డెవలప్‌మెంట్ , ప్రతి వీధికి డ్రైనేజ్ క్లీనింగ్ చేపట్టడం వంటి అంశాలకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. అవార్డు తో పాటు వార్డు అభివృద్ధికి రూ.10 లక్షల రివార్డు సైతం లభించినట్లు సతీష్ తెలిపారు అవార్డు సాధించేందుకు సహకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కమిషనర్తో పాటు ఇతర అధికారులకు , 31 వ వార్డు ప్రజలకు ఈ సందర్భంగా జగ్గారెడ్డి, నిర్మల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, నాయకులు జార్జ్,కూన సంతోష్, కిరణ్ గౌడ్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

BUSINESS | MARKETS | ECONOMY

దేశీయ స్టాక్ మార్కెట్ ప్రత్యేక కథనం

# మార్కెట్లపై 'చమురు' ఎఫెక్ట్.. నష్టాల్లో ముగిసిన సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి పరిస్థితులు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం, అమెరికా వడ్డీ రేట్ల పెంపు భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. దీంతో రెండో సెషన్‌లోనూ సూచీలు నష్టపోయాయి.

**ప్రధాన సూచీలు - ముగింపు స్థాయి**

| సూచీ | ముగింపు | మార్పు |
|---|---|---|
| సెన్సెక్స్ | 75,577.58 (క్రితం ముగింపు 76,132.81) | ▼ 555.23 |
| నిఫ్టీ | 23,635.10 | ▼ 144.05 |

**డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ**
₹ 94.81

**బ్రెంట్ క్రూడ్ (బారెల్)** $98.39 ▲

**బంగారం (ఔన్స్)** $4,400.62 ▲



**సెన్సెక్స్ 30లో ప్రధాన నష్టపోయిన షేర్లు**

- ▼ ఐసీఐసీఐ బ్యాంక్
- ▼ యాక్సిస్ బ్యాంక్
- ▼ అల్ట్రాటెక్ సిమెంట్
- ▼ కోటక్
- ▼ రిలయన్స్
- ▼ హెచ్‌డీఎఫ్‌సీ

**లాభపడ్డ షేర్లు**

- ▲ బీటీఎల్
- ▲ అదానీ పోర్ట్స్
- ▲ హిందుస్థాన్ యూనిలీవర్
- ▲ ఇండిగో
- ▲ హెచ్‌సీఎల్
- ▲ టైటాన్

**అంతర్జాతీయ మార్కెట్‌లో పరిస్థితి**

అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 98.39 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్స్ ధర 4,400.62 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



**అనిచ్చితీ.. చమురు ధరల పెరుగుదల.. మార్కెట్లపై ఒత్తిడి!**

**ఇనెస్టర్లకు జాగ్రత్త!**

## వైట్ కాలర్ జాబ్స్ జోరు..
### హైదరాబాద్‌లో పెరిగిన అవకాశాలు




దేశంలో వైట్ కాలర్ ఉద్యోగ నియామకాలు బలమైన వృద్ధిని నమోదు చేశాయి. వార్షిక ప్రాతిపదికన ఆగస్టులో 14 శాతం నియామకాలు పెరిగాయని నౌకరీ.కామ్ (ఛీఋబనెతీఱ.ఎశీఎ) నివేదిక వెల్లడించింది. గతేడాది ఇదే సమయంలో జాబ్‌స్పీక్ సూచీ 2,664గా ఉండగా.. ఆగస్టు నాటికి 3,028కి చేరింది. వంంఖ్యంగా హైదరాబాద్‌లో నియామకాలు జోరు అందుకున్నాయని నివేదిక తెలిపింది.




కొత్త నియామకాలు, తమ ప్లాట్‌ఫాంలో ఉద్యోగ సెర్చ్ ఆధారంగా నెలవారీ నివేదికను నౌకరీ.కామ్ రూపొందించింది. ఆటో రంగంలో రికార్డు స్థాయిలో 19 శాతం వరకు వైట్ కాలర్ ఉద్యోగ నియామకాలు చేపట్టారు. హెల్త్‌కేర్- 16 శాతం, రిటెయిల్- 15 శాతం, ఇన్సూరెన్స్-12 శాతం, ఐటీ విభాగాల్లో-11 శాతం చొప్పున నియామకాలు జరిగాయి. ఐటీ సెక్టార్ పుంజుకోవడం, నాన్-ఐటీ రంగాలు వేగంగా విస్తరించడమే ఇందుకు కారణమని నివేదిక పేర్కొంది.

శాంసంగ్ ఇండియాలో 100 మంది ఎగ్జిక్యూటివ్‌లపై వేటు..?

8-12 ఏళ్ల అనుభవం ఉన్న వారికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. వారికి 16 శాతం మేర అవకాశం కల్పించారు. ఆ తర్వాత ఫ్రెషర్లకు అవకాశం దక్కుతోంది. వీరిని 15 శాతం మేర నియమించుకున్నారు. నగరాల వారీగా చూస్తే.. హైదరాబాద్ 23 శాతం అధిక నియామకాలతో ముందు వరుసలో ఉంది. ఆ తర్వాత కోల్‌కతా, చెన్నై, బెంగళూరు వంటి నగరాలు ఉన్నాయి.



## బంగారం, వెండికి మళ్లీ రెక్కలు.. రూ.1.60లక్షలకు చేరువలో పసిడి ధర

దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ అనిశ్చితులు, డాలర్ విలువ తగ్గడం, చమురు మంటలతో ఈ లోహాలకు డిమాండ్ ఏర్పడింది. దీనికి తోడు దేశీయంగా పెళ్లిళ్ల సీజన్ వేళ గిరాకీ పెరగడంతో వీటి ధరలు పెరిగాయి. హైదరాబాద్ విపణిలో ఉదయం 10 గంటల ప్రాంతంలో 24 క్యారెట్ల మేలిమి పసిడి 10 గ్రాముల ధర రూ.1,58,900 పలికింది. క్రితం ముగింపుతో పోలిస్తే పుత్తడి దాదాపు రూ.4 వేల మేర పెరగడం గమనార్హం. ఇక, కేజీ వెండి (ాఱశ్రీజవతీ) ధర రూ.2,43,200 పలికింది. ఒక్క రోజే దీని ధర రూ.6వేల పైనే పెరిగింది.

అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4435.20 డాలర్లకు చేరింది. ఔన్సు వెండి ధర 67 డాలర్లు పలికింది. కమొడిటీ ఎక్స్ఛేంజ్‌లోనూ ఈ లోహాల ధరలు పెరిగాయి. గోల్డ్ ఫ్యూచర్స్ (+శీశ్రీస ఖీట్‌బతీవం) 10 గ్రాముల ధర రూ.1.53లక్షలు, సిల్వర్ ఫ్యూచర్స్ కేజీ ధర రూ.2.41లక్షలుగా కొనసాగుతోంది.

తొలి ఫోల్డబుల్ ఐఫోన్‌లో.. ఈ ఫీచర్లు ఉండవా?

అమెరికా-ఇరాన్‌మధ్య ఉద్రిక్తతలతో చమురు ధరలు వరుసగా మూడోరోజు పెరిగాయి. ఆసియా మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 97 డాలర్లు పలికింది. అటు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు వెల్లడికానున్న వేళ డాలర్ విలువ తగ్గింది. యూఎస్ డాలర్ సూచీ రెండు వారాల కనిష్ఠానికి పడిపోయింది. ఈ పరిణామాల వేళ బంగారంలో పెట్టుబడులు శ్రేయస్కరమని మదుపర్లు భావించడంతో ఈ లోహాలకు డిమాండ్ ఏర్పడింది. ఇదిలా ఉండగా.. ఈ వారంలో అమెరికా ప్రొడ్యూసర్ ప్రైస్ ఇండెక్స్, కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ గణాంకాలు వెల్లడి కానున్నాయి. ఫెడ్ వడ్డీరేట్లను నిర్ణయించడంలో ఇవి కీలకం కావడంతో మదుపర్లు వీటిపై దృష్టిసారించారు. దీంతో రాబోయే రోజుల్లో బంగారం, వెండి ధరలు మరింత ఊగిసలాటకు గురయ్యే అవకాశం ఉన్నట్లు బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.



## కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు అదానీ, ఎన్‌టీపీసీ నుంచి దరఖాస్తులు

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు ఆదరణ లభించింది . రూ.37,500 కోట్ల ప్రోత్సాహక ప్రాజెక్టుకు అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎన్టీపీసీ (చీూజ), తాల్చేర్ ఫెర్టిలైజర్స్ వంటి సంస్థలు దరఖాస్తు సమర్పించాయి. యూరియా తయారీ కోసం అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడు ప్రతిపాదనలు చేసినట్లు కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

మొత్తం 7 దరఖాస్తులు రాగా.. అందులో యూరియా ప్రాజెక్టుకు అదానీ గ్రూపు దరఖాస్తు చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. సింథటిక్ నేచరల్ గ్యాస్‌కు-ఎన్‌టీపీసీ, సింథసిస్ గ్యాస్‌కు శ్యామ్ సెల్ ఁ పవర్ వంటి కంపెనీలు దరఖాస్తులు సమర్పించాయి. మొదటి దరఖాస్తుల విండో సెప్టెంబర్ 7న ముగియగా.. సెప్టెంబర్ 8 నుంచి రెండో దశ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది.

వైట్ కాలర్ జాబ్స్ జోరు.. హైదరాబాద్‌లో పెరిగిన అవకాశాలు

ఇంధన అవసరాలకు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు, దేశీయ బొగ్గు నిల్వలను సమర్థవంతంగా వినియోగించాలని కోల్ గ్యాసిఫికేషన్ ప్రక్రియకు కేంద్రం సంకల్పించింది. రూ.37,500 కోట్ల ప్రోత్సాహక పథకానికి మే నెలలో ప్రధాని మోదీ నేతృత్వంలోని క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిన విషయం తెలిసిందే.

## శాంసంగ్ ఇండియాలో 100 మంది ఎగ్జిక్యూటివ్‌లపై వేటు..?




టెక్ దిగ్గజం శాంసంగ్ ఇండియా పలు విభాగాల్లో ఎగ్జిక్యూటివ్ స్థాయి ఉద్యోగులపై వేటు వేసింది. వీటిల్లో టెలివిజన్, హోమ్ అప్లయన్సెస్ వంటి విభాగాలున్నాయి. వ్యయ నియంత్రణలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. డిమాండ్ బలహీన పడటం, విస్తృత స్థాయిలో పునర్వ్యవస్థీకరణ వంటివి కూడా దీనికి కారణంగా నిలిచాయి. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

కంపెనీ ఇప్పటి వరకు 80-100 మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది. కంపెనీలో బ్యాచ్‌ల వారీగా లేఆఫ్‌లు వేసే అవకాశం ఉంది. బ్రాంచ్ మేనేజర్లు, టీమ్ లీడర్లు, ప్రధాన కార్యాలయంలోని డైరెక్టర్ స్థాయి వారిని కూడా తొలగించనున్నట్లు తెలుస్తోంది.

## యువత కోసం 'డేర్ టు గో గ్లామ్'.. సరికొత్తగా మారుతీ బాలెనో

బెంగళూరు: ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మారుతీ సుజుకీ ఇండియా తన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ అయినా బాలెనోలో సరికొత్త వెర్షన్‌ను పరిచయం చేసింది. యువత కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఈ కారును . పండుగ ప్రత్యేక ఆఫర్ కింద రూ.6.09 లక్షల ప్రారంభ ధర (ఎక్స్‌షోరూమ్, బెంగళూరు)తో విడుదల చేసింది. రూ.11వేలతో దీన్ని బుక్ చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది.

కొత్త బాలెనోలో లెవెల్ 2 అడాస్ (అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్) భద్రతా ఫీచర్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, ఐడిల్ స్టార్ట్-స్టాప్ సాంకేతికత వంటివి ఉన్నాయి.

ఇందులో అడ్వాన్స్‌డ్ జెడ్12ఇ పవర్‌ట్రెయిన్ ఇంజిన్ అమర్చారు. ఇది 61 కిలోవాట్ల పవర్‌ను, 112.4 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఏడు రంగుల్లో దీన్ని తీసుకొచ్చారు.

క్యాబిన్ లోపల 22.86 సెంటీమీటర్ల స్మార్ట్‌ప్లే ప్రొం ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇది హై-డెఫినిషన్ డిస్‌ప్లే. సులభమైన ఇంటర్‌ఫేస్‌తో వైర్‌లెస్ యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి.

# నాని 'ది ప్యారడైజ్' రిలీజ్ డేట్‌పై క్లారిటీ



నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీని సెప్టెంబరు 24న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది. అయితే, మరోసారి 'ది ప్యారడైజ్' వాయిదా పడుతుందంటూ గత రెండు మూడు రోజులుగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాలేదని, ఒక పాటను కూడా షూట్ చేయాల్సి ఉందని ఆ పోస్టుల సారాంశం.ఆ వార్తలన్నింటికీ చెక్ పెడుతూ మూవీ విడుదల విషయంలో ఎలాంటి మార్పు లేదని చిత్ర బృందం మరోసారి ప్రకటించింది. ఇందుకు సంబంధించి సెప్టెంబరు 24న రిలీజ్ డేట్‌తో కూడిన పోస్టర్‌ను విడుదల చేసింది. అంతేకాదు, 23వ తేదీ రాత్రి స్పెషల్ ప్రీమియర్లను కూడా ప్రదర్శించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. తెలుగుతో పాటు, ఇతర భాషల్లోనూ ఈ మూవీని విడుదల చేయనున్నారు.విజయవంతమైన 'దసరా' తర్వాత కథానాయకుడు నాని – దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రానున్న సినిమా ఇది. ఇందులో నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'దసరా' మంచి టాక్‌ను సంపాదించుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. నానితో పాటు ఈ మూవీలో మోహన్‌బాబు, తనికెళ్ల భరణి, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు, ఈశ్వరీ రావు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కయాదు లోహర్ కథానాయికగా మెరవనున్నారు.

# విజయ్‌తో సినిమా.. త్రిష నుంచి వచ్చిన మెసేజ్ ఇదే: మాళవిక మోహనన్



ఇండస్ట్రీలో త్రిష లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారన్నారు నటి మాళవిక మోహనన్. కొత్త వాళ్లను ఆమె ఎంతో ప్రోత్సహిస్తారని తెలిపారు. 'సర్దార్ 2' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాళవిక మాట్లాడుతూ త్రిషతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. రజనీకాంత్ ప్రధానపాత్రలో తెరకెక్కిన 'పేట' సినిమాలో ఆమెతో కలిసి వర్క్ చేసిన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో ఆమె తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని తెలిపారు."నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో 'పేట' అవకాశం వచ్చింది. రజనీకాంత్ సినిమా కావడంతో ఎంతో ఆనందించా. కానీ, కమర్షియల్ సినిమా చేసిన అనుభవం లేకపోవడంతో కంగారుపడ్డాను. వారణాసిలో షూటింగ్ జరిగిన వేళ త్రిషతో కలిసి కొన్ని కాంబినేషన్ సీన్లలో నటించాను. అప్పుడే తనతో పరిచయం ఏర్పడింది. ఎంతో బాగా చూసుకున్నారు. ప్రతి విషయంలోనూ నన్ను భాగం చేసేవారు. పరిశ్రమలో చాలా మంది ఎవరి పని వారు చేసుకొని వెళ్లిపోతారు. కానీ, త్రిష కొత్తవారిపై కూడా ఆదరణ చూపిస్తారు. చాలా తక్కువ మంది మాత్రమే అలా చేయగలరు"."ఆ తర్వాత విజయ్‌కు జోడీగా నాకు 'మాస్టర్' సినిమాలో అవకాశం వచ్చినప్పుడు త్రిష స్పెషల్ మెసేజ్ పంపారు. 'బేబీ నీకు ఇంత పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా' అని అన్నారు. అలా అభినందించడానికి పెద్ద మనసు కావాలి" అంటూ త్రిషపై మాళవిక ప్రశంసలు కురిపించారు. కెరీర్ కీలక మలుపు తిరిగే సమయంలోనూ త్రిష ఇచ్చిన ప్రోత్సాహం తనకెంతో ప్రత్యేకమని అన్నారు. 2021లో విడుదలైన 'మాస్టర్' విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఇక మాళవిక నటించిన తాజా చిత్రం 'సర్దార్ 2' సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది

# 'రణబాలి' టార్గెట్ మొదలైంది.. టీజర్ అప్‌డేట్ వచ్చేసింది



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి' . టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. రష్మిక కథానాయిక. ఆర్నాల్డ్ వోస్లూ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ దసరా కానుకగా అక్టోబరు 16న విడుదల కానుంది.ఈ క్రమంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలు షురూ చేసింది. ఇందులో భాగంగా సెప్టెంబరు 9న టీజర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మూవీ విడుదలకు దాదాపు నెల రోజుల సమయం ఉండటంతో సినిమాను ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే టీజర్‌తో ఈ కార్యక్రమాలను మొదలు పెట్టనుంది. ఇది 1854 – 1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతోన్న సినిమా. విజయ్ ఇందులో ఓ యోధుడి పాత్రలో అలరించనున్నారు. ఈ చిత్రానికి అజయ్ – అతుల్ సంగీతం అందిస్తున్నారు.

# అటు రామాయణ.. ఇటు మహాశక్తి.. దీపావళి సందడి డబుల్!



ఈసారి దీపావళికి బాక్సాఫీసు సందడి రెట్టింపు కానుంది. భారీస్థాయిలో తెరకెక్కుతున్న పాన్‌ఇండియా చిత్రం 'రామాయణ'ను దీపావళి సందర్భంగా నవంబరు 6న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన సంగతి తెలిసిందే. రాముడిగా రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయిపల్లవి, రావణాసురుడిగా యశ్ నటిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పుడు మరో ఆసక్తికరమైన చిత్రం వెలుగుల పండగ సందర్భంగా బరిలో నిలిచేందుకు సిద్ధమవుతోంది. అది ఇంకేదో కాదు.. ప్రముఖ నటి నయనతార మరోసారి అమ్మవారి పాత్రలో నటిస్తున్న 'మూకుత్తి అమ్మన్ 2' . తెలుగులో 'మహాశక్తి' టైటిల్‌ను ఫిక్స్ చేశారు.

ఈ చిత్రంలో రెజీనా, దునియా విజయ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సీనియర్ దర్శకుడు సుందర్.సి తెరకెక్కిస్తున్నారు. ఇందులో ఆయన కూడా ఓ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఆరేళ్ల క్రితం ఆర్జే బాలాజీ దర్శకత్వంలో వచ్చిన 'మూకుత్తి అమ్మన్', తెలుగులో 'అమ్మోరు తల్లి' పేరుతో విడుదలై విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో మూకుత్తి అమ్మన్ 2'పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమాను దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అందుకనుగుణంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన నయతార ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.

# కమల్‌కి 'భారతీయుడు'లా... నాకు 'సర్దార్' : కార్తి

తన సినీ కెరీర్‌లో చాలా ముఖ్యమైన సినిమా 'సర్దార్ 2' అన్నారు కథా నాయకుడు కార్తి. కమల్‌హాసన్‌కి 'భారతీయుడు' ఎలాగో.. తనకలా 'సర్దార్' సినిమా అని చెప్పారు. కార్తి.. దర్శకుడు పీఎస్ మిత్రన్ కలయికలో విజయవంతమైన 'సర్దార్'కి కొనసాగింపుగా రూపొందిన చిత్రమే 'సర్దార్ 2'. ఎస్.లక్ష్మణ్ కుమార్ నిర్మించారు. ఆషికా రంగనాథ్, మాళవిక మోహనన్ కథానాయికలు. ఎస్‌జే సూర్య కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఈ నెల 10న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించారు. హీరో అడివి శేష్, దర్శకుడు బోయపాటి శ్రీను ముఖ్య అతిథులుగా హాజరయ్యారు."ప్రస్తుతం తెలుగు చిత్రసీమ చాలా అద్భుతంగా ఉంది. విడుదలైన ప్రతి సినిమా విజయవంతమవుతూ.. ప్రేక్షకుల్ని అలరిస్తోంది. ఇలాంటి టైమ్‌లో 'సర్దార్ 2' వస్తోంది. ఇది కూడా అదే కోవలో ఓ అద్భుతమైన చిత్రమవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అన్నారు బోయపాటి శ్రీను. కథానాయకుడు కార్తి మాట్లాడుతూ.. "సర్దార్' లాంటి ఓ స్పై పాత్ర దొరకడం నా అదృష్టం. తొలి పార్ట్ చేసినప్పుడే నాకు ఓ మంచి ఫీలింగ్ వచ్చింది. ఇలాంటి గూఢచారులకు ఎలాంటి గుర్తింపు, గౌరవం ఉండదు. కానీ, వాళ్ల పనిని అత్యంత కచ్చితత్వంతో చేస్తారు. ఈ చిత్రంలో మహిళా శక్తిని చూస్తారు. దీంట్లో డ్యాన్స్ లేదు. హీరోయిన్లు ఇద్దరూ యాక్షన్ మాత్రమే చేస్తారు" అన్నారు. ఈ కార్యక్రమంలో ఆషికా రంగనాథ్, మాళవిక మోహనన్, వై.రవిశంకర్, సాయిబాబా, బీవీఎస్ఎన్ ప్రసాద్, అభిషేక్, ఎస్.నాగవంశీ, కల్యాణ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



**సూపర్ హీరో కథలో..**

కార్తి – కల్యాణ్ శంకర్ కలయికలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఇది ఓ సూపర్ హీరో ఎలిమెంట్‌తో కూడిన చిత్రమని నిర్మాత సూర్యదేవర నాగవంశీ 'సర్దార్ 2' వేడుకలో వెల్లడించారు.

# పీఎంఓఎస్ ప్రభావం శరీరమంతటా

## ఇది పీఎంఓఎస్ అవగాహన మాసం

పాలీఎండోక్రైన్ మెటబాలిక్ ఒవేరియన్ సింగ్రోమ్ (పీఎంఓఎస్) ఒక్క అండాశయ తిత్తులకే పరిమితం కాదు. శరీరం మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది. ఒకప్పుడు పీసీఓఎస్‌గా పిలుచుకునే ఇది హార్మోన్లు, జీవక్రియలతో ముడిపడిన సమస్య. రుతుక్రమం, సంతాన సమస్యలతో పాటు మధుమేహం వంటి దీర్ఘకాల జబ్బుల ముప్పూ పెరిగేలా చేస్తుంది.

**ఆ తిత్తులు అపరిపక్వ అండాలే**

పీఎంఓఎస్ అనగానే చాలామంది తిత్తుల (సిస్ట్స్) గురించే ఆందోళన చెందుతుంటారు. నిజానికిది అండాశయాలు అవసరానికి మించి హార్మోన్లను విడుదల చేయటం వల్ల తలెత్తే సమస్య. ఇందులో మెదడు, అండాశయాల్లో పుట్టుకొచ్చే హార్మోన్ల మధ్య పరస్పర సంబంధం కీలకపాత్ర పోషిస్తుంది. ముందుగా మెదడులోని హైపోథలమస్ నుంచి విడుదలయ్యే గొనడోట్రోఫిన్ రిలీజింగ్ హార్మోన్ పీయూషగ్రంథిని ప్రేరేపిస్తుంది. అప్పుడు ఫాలికల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ పుట్టుకొచ్చి, అండాశయాలను ఉత్తేజితం చేస్తుంది. దీంతో ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లు తయారవుతాయి. ఈస్ట్రోజన్ ఒక స్థాయికి చేరుకోగానే పీయూషగ్రంథి ల్యూటినైజింగ్ హార్మోన్‌ను ఉత్పత్తి చేసి, అండం విడుదలను ప్రేరేపిస్తుంది. ఈస్ట్రోజన్ మరీ ఎక్కువగా ఉత్పత్తి అయితే హార్మోన్ల సమాచార వ్యవస్థ కుంటుపడుతుంది. ల్యూటినైజింగ్ హార్మోన్ పెరిగితే టెస్టోస్టిరాన్ వంటి మగ హార్మోన్ల మోతాదులు ఎక్కువవుతాయి. ఇవి అండాశయాల్లో అండాలు పరిపక్వమవటాన్ని, విడుదల కావటాన్ని అడ్డుకుంటాయి. ఇలా పరిపక్వం కాని అండాలే బుడిపెలు బుడిపెలుగా.. నీటి తిత్తుల్లా కనిపిస్తాయి. అయితే పీఎంఓఎస్ గల అందరిలోనూ తిత్తులు ఉండాలనేమీ లేదు.

**ఇతర సమస్యలూ..**

పీఎంఓఎస్ గల అందరిలో తిత్తులు ఉండకపోవచ్చు. వీరిలో మగ హార్మోన్లు పెరగటం (హైపర్‌ఆండ్రోజెనీమియా), రుతుక్రమం అస్తవ్యస్తం కావటం (ఓలిగోమెనోరియా), అండం విడుదల కాకపోవటం (అనావ్యులేషన్) వంటి సమస్యలూ కనిపిస్తుంటాయి. వీటి తీరును బట్టి పీఎంఓఎస్‌ను నాలుగు రకాలుగా (ఎ, బి, సి, డి) చెప్పుకోవచ్చు.

ఎ రకంలో మగ హార్మోన్లు ఎక్కువగా ఉండటం, నెలసరి సరిగా అవకపోవటం, అండాశయాల మీద తిత్తులు అన్నీ ఉంటాయి. రక్తపోటు, బరువు, రక్తంలో ట్రైగ్లిజరైడ్లు కూడా పెరుగుతాయి.

బి రకంలో తిత్తులు స్పష్టంగా ఉండవు. మగ హార్మోన్లు పెరుగుతాయి, అండం విడుదల కాదు.

సి రకంలో అండం బాగానే విడుదలవుతుంది గానీ మగ హార్మోన్లు పెరుగుతాయి. తిత్తులు స్పష్టంగా ఉంటాయి. చాలావరకూ ఇది సంతాన పరీక్షల సమయంలో బయట పడుతుంటుంది.

డి రకంలో మగ హార్మోన్ల లక్షణాలేవీ ఉండవు. కానీ నెలసరి సరిగా రాదు. తిత్తులు తలెత్తుతాయి.

**నిర్ధారణ ఇలా**

చాలావరకూ లక్షణాలను బట్టే పీఎంఓఎస్‌ను అంచనా వేస్తారు. హార్మోన్లు, గ్లూకోజు మోతాదులు తెలుసుకోవటానికి కొన్ని రక్త పరీక్షలు అవసరమవుతాయి. అల్ట్రాసౌండ్ స్కాన్‌లో తిత్తులు స్పష్టంగా కనిపిస్తాయి. ఇవి 2-9 మి.మీ. సైజులో 20 కన్నా ఎక్కువగా ఉంటే సమస్యగా నిర్ధారిస్తారు. అయితే రజస్వల అయ్యాక 18 ఏళ్లు వచ్చేంతవరకూ నిర్ధారించటం తగదు.

**ఇన్సులిన్ నిరోధకతతోనే..**

పీఎంఓఎస్ ఇబ్బందులకు ప్రధాన కారణం కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించక పోవటం (ఇన్సులిన్ నిరోధకత). దీంతో కణాల్లోకి గ్లూకోజు సరిగా వెళ్లదు. ఇలా కణాలు ఇన్సులిన్‌కు స్పందించనప్పుడు శరీరం మరింత ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఇది అండాశయ హార్మోన్ల ఉత్పత్తి మీద ప్రభావం చూపుతుంది. మగ హార్మోన్ల ఉత్పత్తీ ప్రేరేపితమవుతుంది. ఇన్సులిన్ నిరోధకత బరువు పెరగటానికీ దారితీస్తుంది. మరోవైపు బరువు పెరగటమూ ఇన్సులిన్ నిరోధకతకు కారణమవుతుంది. దీని మూలంగా రక్తంలో గ్లూకోజు మోతాదులు క్రమంగా పెరుగుతూ, మధుమేహం తలెత్తే అవకాశముంది.

ఒక్క మధుమేహం ముప్పే కాదు.. అధిక బరువు, ట్రైగ్లిజరైడ్లు, చెడ్డ కొలెస్ట్రాల్ పెరగటం వల్ల గుండెజబ్బులు వచ్చే అవకాశమూ పెరుగుతుంది.

**జీవనశైలితో అడ్డుకట్ట**

నిజానికి పీఎంఓఎస్ తల్లి కడుపులో ఉండగానే నిర్దేశితమై ఉంటుంది. దీనికి రకరకాల జన్యువులు కారణమవుతుంటాయి. ఇవి ఉన్నా పీఎంఓఎస్ రావాలనేమీ లేదు. అతిగా తినటం, శారీరక శ్రమ చేయకపోవటం వంటివి జన్యువులను ప్రేరేపించి సమస్యకు దారితీస్తుంటాయి. కాబట్టి జీవనశైలి మార్చుకోవటం చాలా ముఖ్యం. పొట్టలో కొవ్వు, బరువు తగ్గితే దాదాపు అన్ని సమస్యలూ తగ్గుతాయి. అందువల్ల క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం, సమతులాహారం తినటం వంటి జీవనశైలి మార్పులతో బరువు తగ్గించుకోవాలి.

**లక్షణాలు.. ఇబ్బందులు**

- నెలసరి సమయానికి కాకపోవటం. కొందరికి రెండు మూడు నెలలైనా రాదు. ఒకవేళ వస్తే రుతుస్రావం ఆగదు. లేదా కొంచెం కొంచెం కనిపించొచ్చు.
- బరువు పెరగటం, ఊబకాయం
- గర్భధారణలో ఇబ్బంది
- మొటిమలు
- గడ్డం, మీసం, కాళ్లూ, చేతుల వంటి భాగాల్లో వెంట్రుకలు మొలవటం
- జుట్టు ఊడిపోవటం
- మెడ చుట్టుపక్కల, చంకలు, గజ్జల్లో చర్మం నల్లబడటం
- నిస్సత్తువ
- మూడ్ మారటం
- చర్మం మీద సన్న కాయల వంటివి మొలవటం




**మందుల మేలు**

కాస్త చిన్నవయసు వారికి నెలసరి సక్రమంగా రావటానికి హార్మోన్ మాత్రలు ఉపయోగపడతాయి.

మధుమేహంలో వాడే మెట్‌ఫార్మిన్ ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. గర్భధారణ అవకాశాలు పెరుగుతాయి.

చిక్కుళ్లు, ధాన్యాలు, బాదం వంటి వాటిల్లో ఉండే ఇనోసిటాల్స్ మేలు చేస్తాయి. ఇన్సులిన్ నిరోధకత తగ్గటానికి, నెలసరి సమయానికి రావటానికి, అండాశయాలు సరిగా పనిచేయటానికి తోడ్పడతాయి. బరువూ తగ్గుతుంది. అవసరమైతే వీటిని మందుల రూపంలో తీసుకోవాల్సి ఉంటుంది.

థైరాయిడ్ జబ్బు, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలుంటే తగు చికిత్స అవసరం. కొందరికి మగ హార్మోన్ల ప్రభావాన్ని నిలువరించే మందులు అవసరమవుతాయి.

# కడుపు నిండా శ్వాస!



కడుపు నిండా తింటుంటాం. మరి ఎప్పుడైనా కడుపు నిండా శ్వాసించారా? ఇదేం విచిత్రమని అనుకోకండి. ఓసారి పిల్లలు ఎలా శ్వాస తీసుకుంటున్నారో చూడండి. వాళ్లు నిద్రిస్తున్నప్పుడు ఛాతీ కన్నా కడుపు పైకీ కిందికీ కదలటం గమనించే ఉంటారు. శ్వాస తీసుకోవటానికి ఇదో సహజమైన విధానం. గాఢంగా శ్వాస తీసుకోవటానికి తోడ్పడే దీన్ని వైద్యపరంగా డయాఫ్రమాటిక్ బ్రెత్ అంటుంటారు. మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గటానికిది ఎంతగానో తోడ్పడుతుంది.

మీకు ఆందోళన, ఒత్తిడి కలగజేస్తున్నవేంటో చెప్పమని ఎవరినైనా అడిగారనుకోండి. ఒక్కటేంటి? బోలెడన్ని కారణాలను ఏకరవు పెడుతుంటారు. నిజమే. రకరకాల అంశాలు ఆందోళన, ఒత్తిడిని ప్రేరేపిస్తుంటాయి. వీటికి ఎలా ప్రతిస్పందిస్తున్నామనే దాన్ని బట్టి శ్వాస తీసుకుంటుంటాం. సాధారణంగా ఏదైనా ప్రమాదం ఎదురైనప్పుడు దాన్ని ఎదుర్కోవటానికి లేదా పారిపోవటానికి తోడ్పడే ప్రతిస్పందన ప్రేరేపితమవుతుంది. అప్పుడు గుండె, కండరాలు వేగంగా పనిచేయటం.. వీటికి తగినంత ఆక్సిజన్‌ను అందించటానికి శ్వాస వేగం పెరగటం దానంతటదే జరుగుతుంది. ఇది పరిణామక్రమంలో అబ్బిన రక్షణ ప్రక్రియే కావచ్చు గానీ ఇప్పుడు జంతువుల దాడి వంటి ముప్పులేవీ లేవు. అయినా వ్యక్తిగత విభేదాలు, ఉద్యోగ వ్యవహారాలు, ట్రాఫిక్ జామ్‌లు, పని ఒత్తిళ్లు, లక్ష్యాల వంటివన్నీ ఆధునిక ఒత్తిడి కారకాలుగా పరిణమిస్తున్నాయి. ఇలాంటి రోజువారీ ఒత్తిడి, ఆందోళన తగ్గటానికి గాఢ శ్వాస ఎంతో మేలు చేస్తుంది.

మన ఊపిరితిత్తుల అడుగున గుమ్మటం ఆకారంలో డయాఫ్రం అనే కండర పొర ఉంటుంది. ఇది శ్వాస ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుంది. శ్వాస తీసుకున్నప్పుడు డయాఫ్రం సంకోచించి, కిందికి కదులుతుంది. దీంతో ఛాతీ కుహరంలో ఎక్కువ ఖాళీ ఏర్పడి, ఊపిరితిత్తులు వ్యాకోచించటానికి వీలు కల్పిస్తుంది. శ్వాస వదిలినప్పుడు డయాఫ్రం వదులై, పైకి ఛాతీ కుహరంలోకి కదులుతుంది. నిజానికి గాఢ శ్వాస తీసుకోవటానికి దీన్ని ఎలా వాడుకోవాలో పుట్టినప్పటి నుంచే మనకు తెలుసు. అయితే వయసు మీద పడుతున్నకొద్దీ దీన్ని మరచిపోతుంటాం. రోజువారీ ఎదురయ్యే ఒత్తిళ్ల దగ్గరి నుంచి నాజూగ్గా కనిపించటానికి కడుపును 'లోపలికి లాక్కోవటం' వంటి రకరకాల కారణాలతో 'కడుపు నిండా శ్వాస తీసుకునే పద్ధతి'ని మరచిపోతున్నాం. దీన్ని తిరిగి అలవాటు చేసుకోగలిగితే మరింత ఎక్కువ ఆక్సిజన్ లభించేలా చూసుకోవచ్చు. మరో మంచి విషయం- వేగస్ నాడి ఉత్తేజితం కావటం. మెడ కింది నుంచి ఛాతీ ద్వారా పెద్దపేగు వద్దకు విస్తరించే ఈ నాడి విశ్రాంతి ప్రతిస్పందనను ప్రేరేపిస్తుంది. దీంతో గుండె వేగం, రక్తపోటు తగ్గుతాయి. మానసిక ఒత్తిడి, ఆందోళనా తగ్గుముఖం పడతాయి.

**సాధన ఇలా..**

వెల్లకిలా పడుకొని, మోకాళ్లను పైకి లేపాలి. (కూర్చొనీ చేయొచ్చు)

ఒక చేతిని ఛాతీపై, మరో చేతిని కడుపు మీద ఆనించాలి.

ముక్కు ద్వారా నెమ్మదిగా, కడుపును ఉబ్బిస్తూ గాఢంగా శ్వాస తీసుకోవాలి. ఛాతీ మీదుండే చేయి స్థిరంగా అలాగే ఉండేలా, కడుపు మీది చేయి పైకి కదిలేలా చూసుకోవాలి.

తర్వాత కడుపు కండరాలను బిగిస్తూ, లోపలికి లాక్కుంటూ పెదవుల ద్వారా శ్వాస వదలాలి. కడుపు మీది చేయి కిందికి యథాస్థానానికి వచ్చేలా చూసుకోవాలి.

- ఇలా 5 నుంచి 10 నిమిషాలు సాధన చేయాలి. వీలైతే రోజులో చాలాసార్లు చేసినా మంచిదే. ఒకసారి ఈ విధానం అలవాటయ్యాక కూర్చొని, నిల్చొని కూడా చేయొచ్చు.

**తేలికైన పద్ధతిలో**

కడుపుతో శ్వాస తీసుకోవటం తెలియకపోతే ఇలా ప్రయత్నించి చూడండి.

కుర్చీలో కూర్చొని, ముందుకు వంగాలి.

మోచేతులను మోకాళ్ల మీద ఆనించాలి.

మామూలుగా శ్వాస తీసుకోవాలి.

- ఈ భంగిమ కడుపుతో శ్వాస తీసుకునేలా చేస్తుంది. ఎలా శ్వాస తీసుకుంటున్నారో ఇట్టే తెలిసిపోతుంది.

# ఆన్‌లైన్.. 'ఆరోగ్య ఆందోళన'!



తలనొప్పో, ఛాతీనొప్పో.. ఎప్పుడో అప్పుడు ఇలాంటి సమస్యలకు కారణమేంటో తెలుసుకోవాలని అనుకోవటం, కుతూహలం కొద్దీ ఆన్‌లైన్‌లో వెతకటం మామూలే. అయితే అదే పనిగా వెతుకుతుంటే? రకరకాల కథనాలు, ఇతరుల అనుభవాలను చదివాక ఆందోళనకు గురవుతుంటే? గంటలకొద్దీ ఆ సమాచారం కోసమే అన్వేషిస్తుంటే? ఇది రోజువారీ పనులకూ ఆటంకం కలిగిస్తుంటే? సమస్యగా మారినట్టే. దీని పేరే సైబర్‌కాండ్రియా. అంటే అంతర్జాలంలో ఆరోగ్య సమాచారం కోసం అతిగా శోధిస్తూ, చివరికి తీవ్రంగా ఆందోళన చెందటమన్నమాట. ఇలా ఎంత ఎక్కువగా వెతుకుతుంటే అంత ఎక్కువగా ఆందోళనకు గురవుతున్నట్టు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఆరోగ్య సమాచారాన్ని శోధించే క్రమంలో ఆందోళన కలగటం, ఆందోళనతో మరింత వెతకటం.. ఇలా చివరికిదో విష వలయంలా తయారవుతుంది.

**లక్షణాలు కనిపెట్టండి**

ఆన్‌లైన్‌లో ఆరోగ్య సమాచారం కోసం వెతికినంత మాత్రాన సైబర్‌కాండ్రియా బారినపడినట్టేమీ కాదు. కానీ ప్రత్యేకించి కొన్ని లక్షణాలు కనిపిస్తుంటే మాత్రం జాగ్రత్త పడాల్సిందే.

ఒకే లక్షణం గురించి పదే పదే వెతకటం.

బోలెడంత సమాచారాన్ని చదివినా మనసు కుదుట పడకపోవటం.

చిన్న ఇబ్బందులనూ తీవ్ర జబ్బు లక్షణాలని నమ్మటం.

సామాజిక మాధ్యమాల్లోనో, ఆరోగ్య వేదికల్లోనో ఇతరులు వెలిబుచ్చిన అనుభవాలను తరచూ లక్షణాలతో పోల్చుకోవటం.

జబ్బు వచ్చిందేమోననే ఆలోచనతో ఏకాగ్రత కుదరకపోవటం.

నాకేమీ కాదు కదా అని తరచూ కుటుంబ సభ్యులు లేదా డాక్టర్లతో వాపోవటం.

**ఎలా బయటపడాలి?**

ఆరోగ్య సమాచారం గురించి శోధించటాన్ని పరిమితం చేసుకోవాలి. నిర్ణీత సమయాన్ని నిర్ణయించుకొని, కచ్చితంగా పాటించాలి. ముఖ్యంగా ఒకే లక్షణం గురించి పదే పదే చదవటం మానెయ్యాలి.

ఆసుపత్రులు, ప్రముఖ ఆరోగ్య సంస్థలు, వైద్యులు అందించే సమాచారాన్ని మాత్రమే చూడాలి.

సామాజిక మాధ్యమాల పోస్టులన్నీ నిజమేనని నమ్మకూడదు. అన్నిసార్లూ ఇవి కచ్చితంగా ఉండకపోవచ్చు. కాబట్టి వీటిని బట్టి ఒక నిర్ణయానికి రావొద్దు.

సొంతంగా జబ్బును నిర్ధారించుకోవటం తగదు. అంతర్జాలంలో సమాచారం కేవలం అవగాహనకు ఉద్దేశించింది మాత్రమే. రోగులను నిశితంగా పరిశీలించి, ఆయా లక్షణాలను విశ్లేషించి, అవసరమైతే తగు పరీక్షలు చేశాకే డాక్టర్లు జబ్బును నిర్ధారిస్తారనే విషయం మరవరాదు.

ఆందోళన తగ్గించుకోవాలి. ఇందుకు తగినంత నిద్ర పోవటం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం, విశ్రాంతి తీసుకోవటం, ధ్యానం, ప్రాణాయామం వంటి పద్ధతులు తోడ్పడతాయి.

**డాక్టర్ దగ్గరికి వెళ్లటానికి సంకోచించొద్దు**

'ఆరోగ్య ఆందోళన'తో రోజువారీ పనులకు విఘాతం కలుగుతున్నా, నిద్ర పట్టకపోతున్నా, ఏకాగ్రత కుదరకున్నా, ఏదో ఒక జబ్బు గురించి అదేపనిగా ఆలోచనలు వస్తున్నా, సమాచారాన్ని తెలుసుకున్నా సంతృప్తి చెందకుండా మళ్లీ మళ్లీ వెతకాలని అనిపిస్తున్నా, నియంత్రించుకోలేని విధంగా ఆందోళన, భయానికి గురవుతున్నా వెంటనే మానసిక నిపుణులను సంప్రదించాలి. ఇందుకోసం సంకోచించొద్దు. తగు చికిత్సతో సైబర్‌కాండ్రియా నుంచి బయటపడే వీలుందని గుర్తించాలి. ఆలోచనలు, ప్రవర్తనను మార్చే కౌన్సెలింగ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. అవసరమైతే డాక్టర్లు మందులూ సూచిస్తారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం




DULEEP TROPHY 2026

# దులీప్ ట్రోఫీ ఫైనల్.. మూడో రోజూ ఈస్ట్ జోన్‌దే జోరు

## సౌత్ జోన్‌పై ఈస్ట్ జోన్ ఆధిపత్యం



ఇషాన్ కిషన్ 270 (334 బంతుల్లో) డబుల్ సెంచరీ

చెన్నై: సౌత్ జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ (ఞబశ్రీవవజూ ుతీశీజూష్ట్రవ) 2026 ఫైనల్లో మొదటి రెండురోజులు బ్యాట్‌తో అదరగొట్టిన ఈస్ట్ జోన్.. మూడో రోజు బౌలింగ్‌లోనూ సత్తాచాటింది. కెప్టెన్ ఇషాన్ కిషన్ (270; 334 బంతుల్లో) భారీ డబుల్ సెంచరీతోడు మిగతా బ్యాటర్లు రాణించడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఈస్ట్ జోన్ 708 పరుగుల భారీ స్కోరు సాధించిన విషయం తెలిసింది. మంగళవారం, మూడో రోజు తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన సౌత్ జోన్ తడబడుతోంది. ఏ ఒక్క బ్యాటర్ కూడా భారీ స్కోరు చేయకపోవడంతో ఆట ముగిసే సమయానికి 242/6 స్కోరుతో నిలిచింది.

**మొన్న ఇచ్చిన షాక్ సరిపోలేదేమో.. పాక్‌కు టీమ్ఇండియా స్ట్రాంగ్ కౌంటర్**

కెప్టెన్ తిలక్ వర్మ (56) అర్ధ శతకం చేయగా.. అతడితోపాటు చామ మిలింద్ (2) క్రీజులో ఉన్నాడు.

### స్కోర్లు వివరాలు

**ఈస్ట్ జోన్ 708 (తొలి ఇన్నింగ్స్)**

ప్రధాన స్కోర్లు

- ఇషాన్ కిషన్ -- 270 (334)
- దేవదత్ పడిక్కల్ -- 62 (104)
- నారాయణ్ జగదీశన్ -- 32
- షేక్ రషీద్ -- 27
- శ్రేయస్ గోపాల్ -- 26
- స్నేరన్ రవిచంద్రన్ -- 23

**సౌత్ జోన్ 242/6 (తొలి ఇన్నింగ్స్)**

ప్రధాన స్కోర్లు

- తిలక్ వర్మ -- 56బి
- దేవదత్ పడిక్కల్ -- 62
- నారాయణ్ జగదీశన్ -- 32
- శ్రేయస్ గోపాల్ -- 26
- స్నేరన్ రవిచంద్రన్ -- 23

### ఈస్ట్ జోన్ బౌలింగ్

- మహమ్మద్ షమీ -- 2 వికెట్లు
- ముకేశ్ కుమార్ -- 2 వికెట్లు
- శిఖర్ మోహన్ -- 1 వికెట్
- ఎండీ కౌనైన్ ఖురేషీ -- 1 వికెట్

ఇంకా రెండు రోజుల ఆట మిగిలి ఉన్న మ్యాచ్‌లో ప్రస్తుతం సౌత్ జోన్ 466 పరుగుల వెనుకంజలో ఉంది.

**ఈస్ట్ జోన్ ఆధిపత్యం కొనసాగుతుందా? మరో రెండు రోజులు మరింత ఆసక్తికరం!**

Duleep Trophy 2026

## పీసీబీ ఇంకా వేల డాలర్లు బకాయి ఉంది: పాక్ మాజీ కోచ్ జేసన్ గెలెస్పీ



ఆస్ట్రేలియా మాజీ బౌలర్ జేసన్ గిలెస్పీ2024లో పాకిస్థాన్ టెస్టు కోచ్‌గా పనిచేసిన విషయం తెలిసిందే. పాక్ కోచ్‌గా ఉన్నప్పుడు తనకు ఎదురైన చేదు అనుభవాలను తాజాగా గుర్తుచేసుకున్నాడు. పాక్ చీఫ్ సెలక్టర్ అకిబ్ జావేద్ (ఞఖునఅఎ జీుజవ) తనను అగౌరవపరిచిన సంఘటనలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నాడు. కోచ్ పదవి కాలానికి సంబంధించి పీసీబీ తనకు ఇంకా వేల డాలర్లు బాకీ ఉందని పేర్కొన్నాడు.

"అకిబ్ జావేద్‌ను చీఫ్ సెలక్టర్‌గా నియమించడంతో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఆ క్షణం నుంచే పాకిస్థాన్ క్రికెట్ (ఞఖునఅర్ఖుఅ జతీఅఎవ్)తో నాకున్న సంబంధం పూర్తిగా మారిపోయింది. ప్రతి విషయంలోనూ ఆయన పెత్తనమే కొనసాగింది. టెస్టు జట్టు బాధ్యతలు చూడటం, ఆటగాళ్లు, సిబ్బందిని పర్యవేక్షించడం, జట్టు ఎంపిక.. ఇలా ఏ విషయంలోనూ ఎటువంటి పాత్ర లేని స్థితికి వచ్చాను. ఆ అనుభవం నన్ను పూర్తిగా నిరుత్సాహపరిచి, కోచింగ్‌పై విరక్తి కలిగించింది. అది నాపై మానసికంగా ప్రభావం చూపింది. నన్ను నేను సందేహించుకునేలా చేసింది. అకిబ్ జావేద్ నా పట్ల పూర్తిగా అగౌరవంగా ప్రవర్తించాడు. అతడికి బోర్డు (గ్రాజీ) మద్దతు ఉంది. అందుకే తనను ఎవరూ ఏమీ చేయలేరని అనుకుంటున్నాడు. ప్రస్తుతం జరుగుతోన్న పరిణామాలను చూస్తుంటే చాలా బాధగా ఉంది. దీనికి అసలు కారకుడు అకిబ్ జావేద్. అతడు అక్కడ ఉన్నంత కాలం పాకిస్థాన్ క్రికెట్ వెనకడుగు వేస్తూనే ఉంటుంది" అని జేసన్ వివరించాడు.

## ఆమె ఓకే అంటేనే.. లేదంటే విడాకులు ఇచ్చేస్తుంది: ఆశిశ్ నెహ్రా



భారత జట్టు ప్రస్తుత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ (+ఖఎవ్త్రఅతీ)పై తరచూ విమర్శలొస్తున్న విషయం తెలిసిందే. జట్టు ఎంపికలో కొంతమందికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం, ఎంపికైన ఆటగాళ్లలో కొందరికి ఒక్కసారి కూడా తుది జట్టులో చోటు కల్పించకపోవడం, ఆటగాళ్ల స్థానాలను మార్చడంతో గంభీర్ విమర్శల పాలవుతున్నాడు. దీంతో అతడిని కోచ్ బాధ్యతల నుంచి తప్పించాలనే డిమాండ్ కొన్నాళ్ల నుంచి వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా కొత్త కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్, ఆశిశ్ నెహ్రా (ూాంష్ట్రఅంష్ట్ర చీవష్ట్రఖ) పేర్లను క్రికెట్ విశ్లేషకులు, అభిమానులు సూచిస్తున్నారు. దీనిపై ప్రస్తుతం ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ కోచ్‌గా ఉన్న నెహ్రా స్పందిస్తూ.. తనకు అలాంటి నిర్దిష్టమైన ఆశయం ఏమీ లేదని పేర్కొన్నాడు. అయితే, ఆ బాధ్యత కోసం తనను సంప్రదిస్తే.. తాను అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని వివరించాడు.

"అవును, అది (టీమ్ఇండియా కోచ్) గొప్ప గౌరవం. కానీ అలాంటి విషయాల గురించి ఎప్పుడూ ప్రణాళికలు సిద్ధం చేసుకోను. భవిష్యత్తులో చూద్దాం. ఇప్పటికైతే నాకు అలాంటి ఆశయం ఏమీ లేదు. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ (+ు) కోచ్‌గా సంతోషంగా ఉన్నాను. టీమ్ఇండియా (ఁఖుఎ ×అఎఖు) కోచ్‌గా వస్తానా?లేదా అనే దానిపై ఇప్పుడు సమాధానం చెప్పడం చాలా కష్టం. ముందుగా నా భార్యను అడగాలి. ఆమెకు చెప్పకుండా ఏమైనా చేశానంటే.. విడాకులు ఇచ్చే ప్రమాదం ఉంది" అని సరదాగా అన్నాడు. ఇక జాతీయ జట్టుకు కోచింగ్ అంటే ప్రయాణాలతో కూడిన వ్యవహారమని.. ఏడాదిలో దాదాపు ఎనిమిది లేదా తొమ్మిది నెలలు జట్టుతోనే ఉండాల్సి వస్తుందన్నాడు. ఇది అంత సులభమైన విషయం కాదని పేర్కొన్నాడు.

అదే విధంగా.. 2027 వన్డే ప్రపంచ కప్ (జెతీశీశ్రీం జబబజూ 2027) భారత జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఉంటారా లేదా అని ఇప్పుడే చెప్పలేమని నెహ్రా అన్నాడు. వరల్డ్ కప్‌కు ఇంకా 13 నెలల సమయం ఉండటం, ప్రస్తుతానికి రోకో (=కీంకో) జట్టులోకి వచ్చే అవకాశాన్ని కొట్టిపారేయలేమని తెలిపాడు. టెస్టులు, టీ20లకు వీడ్కోలు పలికి వన్డేలు మాత్రమే ఆడుతోన్న రోహిత్, కోహ్లీ.. సెప్టెంబర్ 27 నుంచి ప్రారంభమయ్యే వెస్టిండీస్ వన్డే సిరీస్‌తో బరిలోకి దిగనున్నారు.

## స్వర్ణంపై శీతల్ గురి



అహ్మదాబాద్: భారత్‌లో తొలిసారిగా జరుగుతున్న ప్రపంచ పారా ఆర్చరీ సిరీస్‌లో స్టార్ అథ్లెట్, కాంపౌండ్ పారా ప్రపంచ ఛాంపియన్ శీతల్ దేవి అంచనాలకు తగ్గ ప్రదర్శనే చేస్తోంది. ఆమె మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో ఫైనల్‌కు దూసుకెళ్లి స్వర్ణంపై గురి పెట్టింది. సెమీఫైనల్లో శీతల్ 145-143తో భారత్‌కే చెందిన సరితపై విజయం సాధించింది. ఫైనల్లో ఆమె ఐజాదా సీడన్ (కజకిస్థాన్)తో తలపడనుంది. సరిత కాంస్యం కోసం వాంగ్ హ్యూటింగ్ (చైనా)తో పోటీ పడనుంది. ఇంకా పలు విభాగాల్లో భారత్‌కు పతకాలు ఖాయమయ్యాయి. డబ్ల్యూ-1 మహిళల విభాగంలో తన్వి ప్రవీణ్ రజతం సాధించింది. ఆమె ఫైనల్లో 4-6తో క్రిస్టోస్ మిసోస్ (సైప్రస్) చేతిలో ఓటమి పాలైంది. డబ్ల్యూ-1 పురుషుల విభాగంలో యుగళ్ గార్గ్ కాంస్యం నెగ్గాడు. ఈ పతక పోరులో అతను భారత్‌కే చెందిన పవన్ కుమార్‌పై నెగ్గాడు. పురుషుల రికర్వ్ విభాగం సెమీస్‌లో హర్విందర్ సింగ్, విజయ్ సుండి 5-1తో జియా లీ-జు వెంజాన్ (చైనా) ద్వయంపై నెగ్గి ఫైనల్లో అడుగు పెట్టారు. మహిళల రికర్వ్‌లో భావన-పూజ జోడీ కూడా స్వర్ణ పోరుకు అర్హత సాధించింది. ఈ జంట 6-2తో ఇరాన్ క్రీడాకారులను ఓడించింది. రికర్వ్ మిక్స్‌డ్ టీం విభాగంలో భావన-హర్విందర్ 6-0తో ఇండోనేసియా జంటను ఓడించి ఫైనల్ చేరింది. పురుషుల కాంపౌండ్ విభాగంలో శ్యామ్ సుందర్-తోమన్ కుమార్ ద్వయం 154-153తో బవో యిరుయ్-ఫెంగ్ యూ (చైనా) జంటను ఓడించి ఫైనల్లో అడుగుపెట్టింది. కాంపౌండ్ మహిళల్లో శీతల్ దేవి, పాయల్ నాగ్ జోడీ సెమీఫైనల్లో ఓడి కాంస్యం కోసం బరిలో నిలిచింది. డబ్ల్యూ-1 మహిళల విభాగంలో స్వాతి చౌదరి కాంస్యం కోసం పోటీ పడనుంది. ఆమె సెమీస్‌లో 1-7తో లియు జింగ్ (చైనా) చేతిలో ఓటమి పాలైంది. కాంపౌండ్ పురుషుల విభాగంలో ప్రపంచ ఛాంపియన్ తమన్ కుమార్ సెమీస్‌లో 144-146తో కెన్ స్వాగుమిలాంగ్ (ఇండోనేసియా) చేతిలో పరాజయం పాలయ్యాడు. అతను కాంస్యం కోసం తలపడనున్నాడు. మరో భారత కాంపౌండ్ ఆర్చర్ గుర్విందర్ సింగ్ క్వార్టర్స్‌లో 141-143తో స్వాగుమిలాంగ్ చేతిలో ఓడి పతకానికి దూరమయ్యాడు. డబ్ల్యూ-1 పురుషుల విభాగంలో భారత ఆర్చర్లు అదిల్ నజీర్, నూరుద్దీన్ క్వార్టర్స్‌లో పరాజయం పాలయ్యారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం

12
బుధవారం సెప్టెంబర్ 09, 2026
www.trinetnews.com

# గ్రాఫాలజీ, వ్యక్తిత్వ వికాస రంగాల్లో భూమా శ్రీనివాసరావు సేవలు మరువలేనివి



**రవీంద్ర భారతి, హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్ 8 :**
గ్రాఫాలజీ, సైకాలజీ, కౌన్సిలింగ్, వ్యక్తిత్వ వికాస రంగాల్లో భూమా శ్రీనివాసరావు అందిస్తున్న సేవలు అపూర్వమైనవని తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి, ఎమ్మెల్సీ మధుసూదన చారి అన్నారు.
గ్రాఫాలజిస్ట్‌గా గుర్తింపు పొందిన సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీలు పొందిన శ్రీనివాసరావు, గ్రాఫాలజీలో పలు డిప్లొమా కోర్సులు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ప్రత్యేక శిక్షణలను పూర్తి చేశారని పేర్కొన్నారు. లెక్చరర్, కౌన్సిలర్, సైకాలజిస్ట్, గ్రాఫాలజిస్ట్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించడం అభినందనీయమన్నారు.
శ్రీనివాస రావుకు లయన్స్ క్లబ్ బెస్ట్ గ్రాఫాలజిస్ట్ అవార్డు, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియన్ ఎక్సలెన్స్ అవార్డు గ్రాఫాలజీ అండ్ సోషల్ వర్కర్ అవార్డును అందుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

# ముకేష్ 50వ వర్ధంతి సందర్భంగా 'కభీ కభీ మేరే దిల్ మే' సంగీత విభావరి







**ప్రముఖ గాయకుడు ముకేష్‌కు రామ్‌క్రి మెలోడీస్ ఘన సంగీత నివాళి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 8:**
హిందీ సినీ సంగీత ప్రపంచంలో తన మధుర గానంతో చిరస్థాయిగా నిలిచిన ప్రముఖ గాయకుడు ముకేష్ 50వ వర్ధంతిని పురస్కరించుకుని రామ్‌కి మెలోడీస్ ఆధ్వర్యంలో 'కభీ కభీ మేరే దిల్ మే' పేరుతో ప్రత్యేక సంగీత విభావరి నిర్వహిస్తున్నారు.
ముకేష్ ఆలపించిన ఎన్నో సూపర్‌హిట్, మధుర గీతాలను గాయనీ గాయకులు ఆలపించి ఆయనకు సంగీత నివాళి అర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీకే రావు, గంటి రామకృష్ణ, పీఎస్‌పీ కశ్యప్, వెంకటేశ్వరరావు, వై. నందకిశోర్, రేణుక రమేష్, గంటి శైలజ, స్వర కళ్యాణి, ఆర్తి చీడి, అనిత తదితరులు తమ గానంతో సంగీతాభిమానులను అలరించనున్నారు.
హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, కళా లలిత కళావేదికలో మంగళవారం సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది.
ముకేష్ గాన ప్రస్థానాన్ని, ఆయన అందించిన చిరస్మరణీయ గీతాలను మరోసారి గుర్తుచేసేలా ఈ సంగీత కార్యక్రమాన్ని రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. సంగీతాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఆలోచింపజేసిన ఏడోగది నాటకం







**రవీంద్ర భారతి, హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్ 8 :**
పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ రఘుబాబు 37వ వర్ధంతి సందర్భంగా స్మృతాంజలి సభ మంగళ వారం రవీంద్ర భారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీజయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీజ సాదినేని దర్శకత్వంలో ఏడో గది అనే నాటకాన్ని ప్రదర్శించారు. అంతరించిపోతున్న నాటక రంగాన్ని కాపాడుకోవాలని పలువురు వక్తలు సూచించారు. సమాజంలోని పలు అంశాలపై కళాకారుల ప్రదర్శనలు ఆహూతులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు వివిఎన్ ఆదిత్య, నిర్వాహకులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కిశోర్ దా స్మృతిలో 'గాతా రహే హమారా దిల్ -- సీజన్ 15'







**హిందీ, తెలుగు కరావోకే గీతాలతో సంగీత విభావరి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 8:**
ప్రముఖ గాయకుడు కిశోర్ కుమార్ (కిశోర్ దా) స్మృతిలో చిత్రపు బ్రదర్స్ కల్చరల్ అండ్ ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'గాతా రహే హమారా దిల్ -- సీజన్ 15' పేరుతో ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నారు.
హిందీ, తెలుగు చిత్రసీమకు చెందిన ప్రసిద్ధ గీతాలను కరావోకే రూపంలో గాయనీ గాయకులు ఆలపించి సంగీతాభిమానులను అలరించనున్నారు. కార్యక్రమంలో ఎస్.వి. రావు, సుబ్రహ్మణ్యం డి., బి. చిరంజీవి, సింధుజ, జ్యోతి గాన సరస్వతి, జయలలిత ఎ., వి. సవిత శ్రీ తదితరులు పాల్గొని తమ గాన ప్రతిభను ప్రదర్శించనున్నారు.
ఈ కార్యక్రమంలో సి. రవీందర్, సి. ప్రకాష్, సంగీత సాంస్కృతిక సేవారత్న సి. పురుషోత్తం, అశోక్ కుమార్ తదితరులు పాల్గొననున్నారు.
హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, దీక్షితులు కళావేదికలో సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సంగీత విభావరి జరగనుంది. కార్యక్రమాన్ని యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా 'గోకుల కృష్ణ గోపాలకృష్ణ' సంగీత విభావరి







**22వ సినీ సంగీత విభావరికి ఏర్పాట్లు పూర్తి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 8:**
శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని శ్రవణ రాగసుధ శ్రవణానందం (శ్రారాశ్రా) ఆధ్వర్యంలో 22వ సినీ సంగీత విభావరి 'గోకుల కృష్ణ గోపాలకృష్ణ' కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించనున్నారు.
హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ రెండవ అంతస్తు హాలులో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ సంగీత కార్యక్రమం జరగనుంది. శ్రీకృష్ణుని భక్తి, మహిమలను ప్రతిబింబించే సినీ గీతాలతో పలువురు గాయనీ గాయకులు ప్రేక్షకులను అలరించనున్నారు.
శ్రారాశ్రా సంస్థ అధ్యక్షులు, కార్యనిర్వాహకులు కె. సంతోష్ కుమార్, నాగ శిరీష ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంస్థ ముఖ్య సలహాదారు, జూనియర్ బాలు నాగ శివరామ్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. సంగీతాభిమానులు, శ్రీకృష్ణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# రమేష్ నాయుడు సుమధుర గీతాలతో ఆర్‌కే ఎంటర్‌టైనర్స్ సంగీత కార్యక్రమం







**తెలుగు, హిందీ మధుర గీతాల సమాహారం**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 8:**
ప్రముఖ సంగీత దర్శకుడు కీ.శే. రమేష్ నాయుడు స్మరణలో ఆర్‌కే ఎంటర్‌టైనర్స్ ఆధ్వర్యంలో 23వ కార్యక్రమంగా తెలుగు, హిందీ సినీ గీతాల ప్రత్యేక సంగీత విభావరిని మంగళవారం నిర్వహిస్తున్నారు.
'తాడి సెట్టు తల్లి కాదూ..!', 'కాకినాడ రేవు కాడ..!', 'కడగంటి కొలకుల్లో..!', 'వస్త్ర జష్ఘుఅస 'వస్త్ర ఝుతీవ..!' తదితర మధుర గీతాలతో సంగీతాభిమానులను అలరించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. గాయనీ గాయకులు శ్రీమతి కల్పన, శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీమతి పావని, శ్రీమతి కిరణ్మయి తమ గానంతో అలరించనున్నారు. ఈ కార్యక్రమంలో డా. శంకర్ రామిశెట్టి, ఆర్‌కే ఎంటర్‌టైనర్స్ వ్యవస్థాపకుడు, బహుముఖ గాయకుడు, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ మాజీ అసిస్టెంట్ కమిషనర్ ప్రత్యేకంగా పాల్గొననున్నారు. అలాగే మురళి, రవిప్రసాద్, జగదీశ్, భాస్కర్, మహాదేవ్ తదితరులు పాల్గొననున్నారు. హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో సాయంత్రం 4.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136